తీన్మార్
తెలుగు దినపత్రిక

## వాగ్బాణాలే - జవాబు లేదు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంభాషణా చతురు డు. పదప్రయోగాలతో,వాగ్బాణాలతో ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా చేస్తున్నారు. ఎక్కడ ఏ పదం ఉప యోగించాలో, ఏ ఉపమానాన్ని వాడాలో ఆయనకు బాగా తెలుసు.ఇందుకు ఎన్నో ఉదాహరణలు. తాజాగా, అదానీ వ్యవహారంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టేందుకు ఆయన ప్రతిపక్షాలు విసిరే బురదలోనూ కమలం వికసిస్తుందంటూ సెటైర్ వేశారు.ఇది వినడానికి ఎంతో సొంపుగా ఉంది. లాజికల్‌గా ఉంది. నైతికంగా మాత్రం నిలబడదు. తన ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణ లకు సూటిగా సమాధానం చెప్పకుం డా యూపీఏ కాలం నాటి కుంభకోణాలను ఏకరవు పెట్టి ప్రతిపక్షాల నోళ్ళు మూయించేందుకు ప్రయత్నించారన్న అభిప్రాయం అందరి లోనూ వ్యక్తం అవుతోంది. యూపీఏ పాలనలో స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలపై ఆరోపణలు, ప్రత్యారోప ణలతో పార్లమెంటు రోజుల తరబడి వాయిదా పడింది. ఇప్పుడు అదానీ వ్యవహారం పార్లమెంటును రోజుల తరబడి కుదిపేస్తోంది. ప్రధాని ప్రస్తావించిన యూపీఏ కాలం నాటి కుంభకోణాలపై విదేశీ సంస్థల నుంచి మాట పడలేదు.అదానీ నడిపిన వ్యవహారాన్ని గురించి అమె రికాకి చెందిన పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ వ్యాఖ్యాని స్తూ జాతీయవాదం ముసుగులో కోట్లాది విలువైన షేర్ల ను మసిపూసి మారేడు కాయ చేశారంటూ వ్యాఖ్యానిం చింది. యూపీఏ హయాంలో వెలుగు చూసిన కుంభ కోణాల సందర్భంగా ఏ విదేశీ సంస్థా ఈ మాదిరి వ్యాఖ్య చేయలేదు. స్పెక్ట్రమ్ కుంభకోణంలో యూపీఏ ప్రధాన భాగస్వామ్య పక్షానికి చెందిన డిఎంకె నాయకుడు రాజా నూ, ఆనాటి డిఎంకె అధ్యక్షుడు కరుణానిధి కుమార్తె, పార్లమెంటు సభ్యురాలు కనిమొళిని జైలులో పెట్టారు. యూపీఏ హయాం నాటి కుంభకోణాలు కేవలం జాతీ య స్థాయిలోనే ప్రభుత్వం ప్రతిష్టను మంటగలపగా, ఇప్పటి అదానీ వ్యవహారం అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వప్రతిష్టను మసకబార్చింది. దీనిని గురించి ప్రతి పక్షాలు ప్రస్తావించినప్పుడు ప్రధానమంత్రి కనీసం మాట మాత్రంగానైనా సమాధానం చెప్పలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభకోణాల గురించి ఆయన ఇదే సభలో ఇదే స్థానంలోఉండి ఎన్నిసార్లు ఎండగట్టారో నిరంతర వార్తా స్రవంతులను వీక్షిస్తున్న వారికి తెలుసు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేసే అవకాశాన్నీ,సమయాన్నీ ఆయన తన ప్రభుత్వం చేసిన మంచి పనులకు, ప్రతిపక్షాలపై విమర్శలకే ఎక్కువ వినియోగించారు. రాజ్యాంగంలోని 356వఅధికరణాన్ని విని యోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ ప్రభుత్వం పడగొట్టిందంటూ మోడీ వెల్లడించి న గణాంకాల వివరాలను ఎవరూ కాదనడం లేదు. అయితే, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను ఫిరా యింపుల ద్వారా పడగొట్టింది తమ ప్రభుత్వ హయాంలోనేనన్న సంగతిని విస్మరించారు. అవినీతి విషయం లో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందం టూ మోడీ చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి గురించి మీడియాలో రోజూ కథనాలు వస్తున్నా యి. కర్నాటకలో సాక్షాత్తూ మంత్రులే పనుల్లో కమిషన్ డిమాండ్ చేయడం వల్ల ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకున్న ఘటనలకు ప్రధాని ఏంసమాధానం చెబు తారు. అసోంలో, త్రిపురలో అవినీతి ఆరోపణల కారణం గానే ముఖ్యమంత్రులను మార్చాల్సి వచ్చింది. అంత మాత్రాన కాంగ్రెస్ అవినీతినీ,యూపీఏ భాగస్వామ్య పక్షాల అవినీతినీ ఎవరూ సమర్ధించరు. కానీ, అవినీతి విషయంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని ప్రజ లు బాహాటంగా చెప్పుకుంటున్నారు.కరోనా నిరోధక వ్యాక్సిన్ల తయారీ, పంపిణీ గురించి ప్రధానమంత్రి పదే పదే చెబుతున్నారు.రెండు వ్యాక్సిన్ల తయారీ యూనిట్ల కు యూపీఏ హయాం లోనే బీజాలు పడ్డాయి. విదేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేయడంలో మోడీ చొరవ చూపడం వల్లనే ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం భారత్‌ని ప్రశంసిం చింది పొరుగుదేశాలు, మిత్ర దేశాలు కష్టాల్లో ఉన్నప్పు డు ఆదుకోవడం అనేది యూపీఏ హయాంలోనూ జరిగింది.అలాంటివి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా క్రమానుగతంగా జరిగిపోతూ ఉంటాయి. కుంభకోణాల పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు కాంగ్రెస్ హయాంలో జరిగింది. బోఫోర్స్ కుంభకోణంపై ఆనాటి కేంద్ర మంత్రి శంకరానంద నేతృత్వంలో జేపీసీని ఏర్పా టు చేయడం జరిగింది. అదానీ వ్యవహారంపై జేపీసీని ఏర్పాటు చేయమన్న ప్రతిపక్షాల డిమాండ్‌ని ఆమోదిం చేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది. వాదనా పూర్వకంగా తీసుకుంటే ఇలాంటివి ఎ న్నో ఉన్నా యి. ప్రతిపక్షాల డిమాండ్లకు స్పందించడం ప్రభుత్వం ధర్మం. అందుకు విరుద్ధంగా ఏవేవో చెప్పుకుంటూ పోవ డం తప్పించుకోచూడటమే. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రధానమంత్రి సూటిగా సమాధానాలు చెప్ప లేదు. ఎదురుదాడితోనే తన ప్రసంగాన్ని ముగించారు. అందుకే, హిందూసేన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడం ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇరవై ఏళ్ళ క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న ఘటనలపై బీబీసీ డాక్యుమెంటరీని రూపొం దించింది. అది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందంటూ ఫిర్యాదులు రావడంతో ఆ డాక్యు మెంటరీ ప్రదర్శనను కేంద్రం నిషేధించింది.దానిపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది.అది వేరే విష యం. ఒక ప్రత్యేక కార్యక్రమంపై నిషేధం విధించాలని కోరడం వేరు, అసలు ఆ సంస్థ ప్రసారాలనే నిషేధించాల ని కోరడం వేరు. ఈ తేడాను సుప్రీంకోర్టు తీర్పు గుర్తు చేసి నట్టు అయింది. ప్రపంచ వ్యాప్తంగా బీబీసీకి ఉన్న ప్రాము ఖ్యత, గుర్తింపును దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు హిందూసేన అధ్యక్షుడు విష్ణు గుప్తా దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. నిజానికి ఇది మతంతో సంబం ధం ఉన్న డాక్యుమెంటరీ కానే కాదు. ఆనాటి ఘటనల గురించి నేటి తరం వారికి గుర్తు చేయడమే ఆ సంస్థ ఉద్దే శ్యం కావచ్చు.అయితే,జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్ వాదన పూర్తిగా అసంబద్ధమని స్పష్టం చేస్తూ,ఇలాంటి పిటిషన్ ల వల్ల కోర్టు సమయం వృధా అవుతోందని పేర్కొంది. ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు అసహనాన్ని వ్యక్తం చేయడం ఇదిమొదటి సారి కాదు.ప్రజాప్రయోజనం లేని అంశాలపై ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు చేయడం ఈ మధ్య అలవాటైందని ఆ మధ్య సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు నిర్వహిం చిన పదవి కాలంలో జరిగిన సంఘటనల గురించి ప్రస్తా విం చడం వల్ల వివరాలను తెలియజేయాల్సిందిగా కేంద్రానికి కోర్టు నోటీసులు ఇచ్చింది.

# ఓటర్ స్లిప్ లు సరైన సమయంలో పంపిణీ చేయాలి

**– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ ఈ నెల 21 లోపు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన జూమ్ మీటింగ్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, ఏ.ఇ.ఆర్.ఓ.లు, సెక్టార్ అధికారులు, ఎంపిడిఓ లు మున్సిపల్ కమీషనర్లతో ఓటరు స్లిప్స్ పంపిణీ, వెబ్ కాస్టింగ్, సి–విజిల్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ రేపటి నుండి 21 తేదీ లోపు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తికి అందేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఏరోజు ఎక్కడ ఎలా స్లిప్స్ పంపిణీ చేసేది వివరాల షెడ్యూలును వారికి తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి–విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజక వర్గం వారిగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు రిటర్నింగ్ అధికారికి అందచేయాలని సూచించారు. ఓటరు స్లిప్స్ పంపిణీ ప్రకారం ఎఎస్డి.లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ సందర్శించినప్పుడు ఓటరు స్లిప్స్ పంపిణీపై పూర్తి సమాచారం తెలిపేలా మీ కార్యాచరణ ఉండాలని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ కోసం సిఈఓ కార్యాలయం నుండి వచ్చే ఏజన్సీ నిర్వాహకులతో కెమెరాల సెటప్ కోసం కావలసిన ఏర్పాట్ల వివరాలను 17 తేదీ లోపు సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు బూత్ లెవల్ అధికారి, లేదా సూపర్వైజరు సర్టిఫికెట్ ఇవ్వాలని, కెమెరాల ఏర్పాటు తరువాత అవి సురక్షితంగా ఉండేలా సంబంధిత హెడ్మాస్టర్లతో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ ఏర్పాట్లు పక్కాగా ఉన్నట్లు ముందుగానే నిర్ధారించుకోవాలని, త్రి–పిన్ సాకెట్స్ తప్పసరిగా ఉండాలని, అలాగే పోలింగ్ కేంద్రాలలో వసతుల పట్ల ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్, వాలంటీర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కు ముందు రోజు 29 తేదీ నాడు పోలింగ్ కేంద్రాలకు వచ్చే పోలింగ్ సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని, పోలింగ్ రోజు ఉదయం మాక్ పోలింగ్ కోసం బూత్ లెవల్ ఏజెంట్లను రప్పించడానికి గాను కారోబార్, విఆర్ఎ తదితరులను ముందుగానే గుర్తించి వారికి ఐడి కార్డులు ఇవ్వాలని, వారి వివరాలను ప్రిసైడింగ్ అధికారులకు ముందుగానే ఇవ్వాలని సూచించారు. సువిధ అనుమతులను సకాలంలో ఇవ్వాలని, సి–విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు ఉండాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు రేపు 16 వ తేదీన పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎంసిసి ఎన్నికల నియమ నిబంధనలను వివరించాలని, ఎలక్షన్ ఎక్స్పెండీచర్ రిజిష్టర్ల నిర్వహణ, ఖర్చులకు సంబంధించి రేట్ కార్డు ఇవ్వాలని, ఓటరు స్లిప్స్ పంపిణీ షెడ్యూలు ప్రోగ్రాం ఇవ్వాలని, సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగుల ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన రూట్ ప్లాన్ వివరించాలని, సువిధ ద్వారా పొందే అనుమతులను వివరించాలని, ఇందుకోసం చెక్ లిస్టుతో సిద్దం కావాలని తెలియచేస్తూ, అభ్యర్థులకు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సి– విజిల్ యాప్ వారి మొబైల్స్ లో డౌన్ లోడ్ చేయించాలని, దానిని వినియోగించే పద్ధతులు వివరించాలని, వారితో సమావేశమైన మినిట్స్ పొందుపరచాలని సూచించారు. జూమ్ మీటింగులో కలెక్టరేటు కార్యాలయం నుండి జిల్లా అదనపు రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వెంటే మేమంటున్న ప్రజలు

**– నిత్యం చేరుతున్న చేరికలు నిదర్శనం**
**– 70 మంది కాంగ్రెస్ నాయకులు చేరికలు**
**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





వనపర్తి టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): పని చేసే నాయకుడి, బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట ప్రజలంతా ఎప్పటికి ఉంటారని అందుకు నిత్యం పార్టీలో చేరుతున్న చేరికలు అందుకు నిదర్శనం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మండలం రాజాపేట గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజనగరం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎం నాగిరెడ్డి ఎం సత్యనారాయణ రెడ్డి, ఏం రాజ మహేందర్ రెడ్డి, ఎం శ్రీకాంత్ రెడ్డి, రాములు, వీరితోపాటు కాఫీ తాండ నుంచి 34 మంది మరియు రాజపేట గ్రామంలో 30 మంది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో పార్టీలో చేరారు. గడిచిన 5 ఏండ్ల కాలంలో భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని వేగవంతంగా పనులు చేసి మీ కండ్ల ముందు పెట్టాను ఇక మీ వంతు మీరు ఎంత మెజారిటీ ఇచ్చి గెలిపిస్తారో అంతే వేగంగా పనులు చేయడం నా వంతు అని మంత్రి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏను రెడ్డి, సీనియర్ నాయకులు ఏం.సుదర్శన్ రెడ్డి, ఏం లోకారెడ్డి, గొడుగు ఎల్లయ్య, గొడుగు పెంటయ్య, తప్ప అశోక్, సంపత్ కుమార్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సతీష్ శిలా, రెడ్డి కొట్టం శ్రీనివాస్ రెడ్డి, రాజపేట గ్రామ ఉపసర్పంచ్ సెవ్య నాయక్, ఠాకూర్ నాయక్, మరియు పప్పి తాండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వీరందరూ ఈ ఒక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి మండలం నుంచి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా పార్టీ శిక్షణ తరగతుల కన్వీనర్ మరియు జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పెంద్యం కురుమూర్తి యాదవ్, జి రాములయ్య, వనపర్తి రవిప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సవాయిగూడెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కంది గడ్డ తండా యువకులు



ఆలేర్ టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కంది గడ్డ తండా లో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన యువకులు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరగా మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బానోత్ విజయ్, వినోద్, గూగుల్ తిరుపతి, బానోత్ శివ, మహేష్, విజయ్, సందీప్, ప్రేమ్ రాజ్, నరసింహ, నాగార్జున, లక్పతి ఉండగా ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గాదపాక నాగరాజు, సర్పంచులు కేతావత్ సుజాత వీరయ్య నాయక్, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ లో చేరికలు



రాజపేట, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన యువకులు భారత ప్రధాని నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల నాయకులు మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నెమీల గ్రామ సర్పంచ్ మేకల మమతా రమేష్, పోచంగళ్ళ అశోక్, గ్రామ యువకులు కాకర్ల ప్రశాంత్, సిద్ధులు, కుమారస్వామి, సిద్దాల రాము, కళ్లెం నరేష్, కాకర్ల శ్రీకాంత్, బిర్లా సతీష్, కళ్లెం పరుశురాం, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వంకు మరోసారి అవకాశం కల్పించాలి


**– మంత్రి నిరంజన్ రెడ్డి తోనే వెంకటాంపల్లి అభివృద్ధి పథంలో**
**– మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష**





వనపర్తి టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఉమ్మడి పాలనలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం ను చూసి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు అవుతూనే ప్రజల కష్టాలు తీరుతాయాని నమ్మి ఉద్యమ నాయకుడి వెంట అడుగులు వేసి ఉమ్మడి జిల్లాలో తొలి జెండాను ఎత్తుకున్న నాయకుడు ప్రస్తుత మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నియోజకవర్గంలో, రాష్టంలో పేదల ప్రభుత్వంకు మరోసారి అవకాశం కల్పించాలని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష ప్రజలను కోరారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్తూనియోజకవర్గంలో వెంకటంపల్లి లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ 27 లక్షల 50 వెలతో ఖిల్లా గణపురం నుంచి వెంకటంపల్లి వరకు బీటీ రెన్యూవల్ రోడ్డు, వెంకటం పల్లి నుండి కమలోద్దినపూర్ వరకు రూ 39 లక్షలతో బీటీ రెన్యూవల్ రోడ్డు, ఎస్సీ యాదవ సాగర కమ్యూనిటీ హాల్ తో పాటు భవన యూత్ నిర్మాణాన్ని నిర్మించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. రూ 43లక్షల 60 వెలతో 11 సీసీ రోడ్డు పనులు, రూ 45 లక్షల 99 వెలతో మిషన్ భగీరథ పనులు చేపట్టి 275 నల్లా కనెక్షన్ల ద్వారా మంచి నీటిని అందిస్తున్నామని ఆమె వివరించారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి భారి మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట వెంకటంపల్లి గ్రామ సర్పంచ్ అరుణ సురేందర్, గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంపిటిసి లావణ్య పురుషోత్తం, ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పిటిసి సామ్యా నాయక్, రాష్ట్ర ఆయిల్ ఫారం డైరెక్టర్ లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, యువజన నాయకులు నారాయణ దాస్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలోకి భారీ చేరికలు



వనపర్తి టౌన్, నవంబర్ 15తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ శ్రీ నరేంద్ర మోది సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనుజ్ఞా రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ఈరోజు వనపర్తి పాత బజారుకు చెందిన యువకులు భారీ సంఖ్యలో బిజెపి అభ్యర్థి బూజాల అనుజ్ఞా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక బిజెపి తోనే సాధ్యని యువత బిజెపితో కలిసి ముందుకు నడవాలని సూచించారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

**– బిఆర్ఎస్ వీడిన సీనియర్ నాయకురాలు గడ్డం విజయలక్ష్మి**



ఆలేర్ టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, రుద్రమదేవి మాజీ సొసైటీ అధ్యక్షురాలు గడ్డం విజయలక్ష్మి బుధవారం ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ లో సుమారు 500 మందితో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిర్లా ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల అశ్విని, యాట రాము, యాటలత, కస్తూరి, యాట రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఆలస్యం చెయ్యొద్దు

**– అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు ఆదేశాలు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు సకాలంలో డబ్బులు వారి అకౌంట్లలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కొలనుపాక, ఆలేరు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, ట్యాబ్ ఎంట్రీలు వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు ధాన్యం తరలించి మిల్లులలో సకాలంలో అన్లోడ్ చేయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 293 కొనుగోలు కేంద్రాల ద్వారా 10,882 మంది రైతుల నుండి ఒక లక్షా పది వేల 872 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 78 కోట్ల 97 లక్షలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధాకారి శ్రీనివాసరెడ్డి, అధికారులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు

**– హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి అధ్వర్యంలో చేరిక**



నేరేడుచర్ల, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీలో సమిష్టి స్థానం కల్పించడంలేదని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి ఎన్నో అవమానాలకు గురి అయ్యానని వెంకటేశ్వర్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చింతకుంట్ల సైదులు బెక్కం బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రకాష్, నాగయ్య, జితేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సురేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనతం చిన్న సీతారాం రెడ్డి, రంగారెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, తెలుగుపాటి మల్లాచారి, గజ్జల కోటేశ్వరరావు, మచ్చ శీను, సైదా నాయక్, పాల్వాయి కృష్ణమూర్తి, గజ్జల కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇసాక్, విశాఖ రోషన్, సుఖేందర్ గౌడ్, ఇంజమూరి శ్రీనివాస్, సైదులు, అమరారపు శ్రీరాములు, సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు నక్క రమాదేవి, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ ల్యాబ్ పై పంజా విసిరిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు

**– నిబంధనలకు విరుద్రంగా తయారుచేసి నిల్వ చేసిన ఔషధాలు స్వాధీనం**

**– వాటి విలువ సుమారు 66 లక్షలు గా గుర్తింపు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు పంజా విసిరారు. జిల్లాలోని చౌటుప్పల్ మండలం, కోయలగూడెం రెవెన్యూ పరిధిలో గల ఎస్వీ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ లో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలు తయారు చేస్తూ, నిల్వచేసిన వాటిని అధికారులు స్వాధీన పరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్నటువంటి ఔషధార విలువ సుమారుగా 66 లక్షల రూపాయలు విలువ ఉంటున్నట్టు తెలియజేశారు. స్వాధీనం చేసుకున్న ఔషధాలను చౌటుప్పల్ కోర్టుకు సమర్పించినట్లు భువనగిరి జిల్లా ఔషధ నియంత్రణ అధికారి అశ్విన్ కుమార్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఔషధ నియంత్రణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సి.రాజవర్ధనా చారి, ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కే.దాస్, సూర్యాపేట జిల్లా ఔషధ నియంత్రణ అధికారి జి.సురేందర్, నల్లగొండ ఔషధ నియంత్రణ అధికారి కే.సోమేశ్వర్, తదితర అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ్ అన్నలను మోసం చేసింది బిఆర్ఎస్సే



రాజాపేట, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఈనెల17 న ఆలేరులో మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేయడం సిగ్గుచేటు అని రాజాపేట మండల గౌడ సంఘం నాయకులు బొమ్మగాని నరసింహులు గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో కళ్ళు గీత కార్మికులకు నువ్వు ఎక్సెల్ బండ్లు ఇస్తానని మోసం చేశాడు. సేఫ్టీ మోకులు ఇస్తానని, ఇంతవరకు ఇవ్వలేదు, మునుగోడు మధ్యంతర ఎన్నికల్లో నీ కల్లుగీత కార్మికులకు ఇన్సూరెన్స్ ఇస్తా అన్నాడు ఇప్పటి వరకు ఏం చేయలేదని ఇప్పుడు చేస్తానని అన్నాడు. మళ్ళీ ఎన్నికలు వచ్చాయని ఎన్నిసార్లు గౌడ సోదరులను మోసం చేస్తారు అని బిఆర్ఎస్ నాయకులు మళ్లీ మోసం చేసి మన జీవితాలతో ఆటాడుతున్నారు అని దయచేసి మన మండలం నుంచి సమావేశానికి ఎవరు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్తరి గౌడ్, రాంపల్లి రాజశేఖర్ గౌడ్, గడ్డం కపిల్ గౌడ్, బొమ్మగాని చంద్రమౌళి గౌడ్, గడ్డం సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లో ఎగిరేది నీలిరంగు జెండా

***– గడప గడపకు ప్రచారం చేస్తున్న మేడి ప్రియదర్శిని***







నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): బహుజన రాజ్యం బీఎస్పీ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తోనే సాధ్యమని నకిరేకల్ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. బుధవారం నకిరేకల్ మండలం మొదుగు గూడెం, గోరింకలపల్లి, గ్రామాలల్లో ఇంటింటికి తిరుగుతూ ఏనుగు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూమ్లు నిర్మించినా పేదలకు ఎందుకు ఇవ్వడంలేదని దుయ్యబట్టారు. జనాభాలో 90 శాతం ఎస్సీ, ఎసీబీసీ, మైనార్టీలు ఏకమైనప్పుడే బహుజనుల రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విద్యమంతు రాలైన నేను ఎన్నికల్లో ఒక అవకాశం ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేస్తానాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, జోగు శేఖర్, యశ్వంత్, శ్రీరామ్, మహేష్, కృష్ణ, మహేష్, సురేష్, మల్లేష్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**– మాజీ మున్సిపల్ చైర్మన్ సామల పావని**






రాజన్న సిరిసిల్లా, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): సిరిసిల్లా మున్సిపల్ మాజీ చైర్మన్ సామల పావని మరియు కల్లూరి చందన (అంగన్ వాడిలా సంగం జిల్లా అధ్యక్షురాలు) బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి అనంతరం కాగ్రెస్ పార్టీలో చేరి స్థానిక నేత కేకే మహేందర్ రెడ్డిగల్లీ గల్లీ, వాడ వాడ తిరిగి అధికారంలోకి తేవడానికి కృషి కృషి చేస్తాం అని గతం లో సిరిసిల్లా చైర్మన్ గా వున్నప్పుడు వేలా కోట్లు తెచ్చి ఎంతో అభివృద్ధి చేసాం అని ఢిల్లీకి కూడా పారిశుధ్యం లో అయిదు అవార్డులు వచ్చాయని ఆనలుగురు స్థానిక నాయకులు కేటీఆర్కు ఏది చెప్తే అది వింటూ క్యాడర్ ని దూరం చేసుకుంటు న్నాడని, ఇలా చేస్తే రానున్న ఎన్నికల్లో తప్పకుండా ఒడిపోతావ్ అని అలాగే నన్ను అనేక సార్లు చిన్న చూపు చూసి పార్టీ కార్యక్రమంలో పాల్గొనకుండా ఎలాంటి సమాచారం లేకుండా చాలా మనస్థాపానికి గురిచేసారని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలకు ఆకర్షితమై 15 రోజులు పూర్తిగా పని చేసి గెలిపిస్తాననీ బిఆర్ఎస్ లో ఉండి ఎంకోల్పోయానో నాకన్నా ఎక్కువ ప్రజలకె తెల్సని సిరిసిల్లను ఎంత అభివృద్ధి చేసిన ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంప్రదించకుండా కనీసం సొంత ఇల్లు కూడా లేక అద్దె భవనంలో వుంటున్నాను అని కేటీఆర్ కళ్ళు తెరిచి చూడాలని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుంది ఏవరికి బయకూడకుండా పార్టీలో చేరాను విధి విధి తిరిగి అధిక మెజార్టీ తో గెలిపిస్తన్నాను అని తెలిపింది. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల అధ్యక్షులు,ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం కేసీఆర్

**– సందిల భాస్కర్ గౌడ్**



రాజాపేట, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం రాజాపేట లో బిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు సృష్టించిన సృష్టికర్త సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రకమైన సంక్షేమ పథకాలు అందాయని, ఆలేరులో ముచ్చటగా మూడవసారి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిరిపంగ మహేష్, ఎర్ర గోగుల రాజు, సాయి,గుర్రం బాబు, ఎర్రోళ్ల కరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న సేన జాతీయ యువజన అధ్యక్షుడు ఎన్నిక

**– హైదరాబాద్ లో కోర్ కమిటీ సమావేశం**

**– తీర్మానం చేసిన కార్యవర్గం**

**– జాతీయ అధ్యక్షులు గా పరిటాల రవికుమార్ గౌడ్**

**– ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ కమిటీ**

**– నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**





హైదరాబాద్ బ్యూరో చీఫ్(తీన్మార్ న్యూస్): సర్దార్ పాపన్న సేన జాతీయ యువజన అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు. హైదరాబాద్ లో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు పరిటాల రవి కుమార్ గౌడ్ ను నియమిస్తూ కార్యవర్గ సభ్యుల తీర్మానంతో జాతీయ కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేయగా, జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ హైదరాబాద్ లో నియామక పత్రం అందజేశారు. అనంతరం పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఉద్యమాల గడ్డా, ఉద్యమాల గడ్డ నుండి ఉదయించిన సూర్యుడు వలె రవి కుమార్ గౌడ్ పుట్టుకొచ్చిన రవి ను జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గా నియమించామని తెలిపారు. ఫిబ్రవరి లో ఢిల్లీ లో జరిగే గౌడ హక్కుల సాధనకై, రిజర్వేషన్ కోసం చేపట్టే నిరాహార దీక్షకు గౌడ యువతతో పాటు, బహుజనులు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికైన రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి, ఇంత పెద్ద పదవి బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, గౌడ కులస్తులు హక్కులు, రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర నలుమూలల నుండి బహుజనులు ఏకం చేస్తూ ఢిల్లీలో జరిగే నిరాహార దీక్షకు 29 రాష్ట్రాల నలుమూలల నుండి లక్షలమంది వచ్చి విజయవంతం చేస్తామని, దానికి కావలసిన వన రులు సమకూర్చి ముందుండి నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్, బోయపల్లి నాగరాజు, నిమ్మల సతీష్ గౌడ్, విరమల్ల రమేష్, సతీష్ గౌడ్, రామకృష్ణ గౌడ్, బ్రహ్మం గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, రవి గౌడ్, మురళి గౌడ్, కల్లూరి శివ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, బాలగొని రాజు గౌడ్, కల్లూరి చిన్న శివ, చిందం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో గులాబీ గెలుపు ఖాయం



**– మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య**

ఆలేరు టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక మధిర గ్రామమైన రాజనగరంలో ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సంపతి పద్మావతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్, జంగా పరశురాములు, అమృతం నాగులు, ఆంజనేయులు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలను నమ్మి మోసపోవద్దు



**– బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పరిదే సంతోష్**

ఆలేరు టౌన్, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్, బిజెపిలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పరిదే సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపురంలో టిఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజలకు రైతులకు, మహిళలకు, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీలకు
# వనపర్తి జిల్లా క్రీడాకారులు







పెబ్బేరు, నవంబర్ 15(తీన్మార్ న్యూస్): గ్రామీణ మట్టి పరిమళాలు అంతర్జాతీయ స్థాయిలో మెరువనున్నారు. వనపర్తి జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. సింధు (కంచిరావుపల్లి) పూజ (గోపాలదిన్నె )వంశీ (పెబ్బేర్ )ఈ ముగ్గురు సీనియర్ కేటగిరీకి ఎంపికయ్యారు. లోకేష్ (పాత పల్లి) గౌతం (శ్రీరంగాపూర్) ఈ ఇద్దరు క్రీడాకారులు జూనియర్ కేటగిరికి సెలెక్ట్ అయ్యారు. ఈ గ్రామాల్లోకి చెందిన క్రీడాకారులు టార్గెట్ బాల్ లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు. నేపాల్ లో రాజధాని ఖాట్మండు డిసెంబర్ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే జరుగుతున్న అంతర్జాతీయ సాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొని అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. గత నెల అక్టోబర్ లో శిరిడి లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఈ ఐదుగురిని ఎంపిక చేసినట్లు ఈ విషయాన్ని తెలియజేసిన తెలంగాణ టార్గెట్ బాల్ జనరల్ సెక్రెటరీ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, వనపర్తి జిల్లా టార్గెట్ బాల్ సెక్రెటరీ ఉమా శంకర్ ప్రెసిడెంట్ వి నరసింహ, ఈ.వెంకటేష్ లు తెలిపారు.



# ఏసీడీ బిల్లుల ఉపసంహరణ

ఆదిలాబాద్:విద్యుత్తు శాఖ తరచూ ఏదో పేరుతో వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేయడంపై వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అవసరానికి మించి కరెంటు వాడుకుంటున్నారని డెవలప్‌మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ అంటూ రూ.వేలల్లో వసూలు చేశారు. తాజాగా అదనపు వినియోగ డిపాజిట్ (ఏసీడీ) పేరిట వసూలు చేసేందుకు సిద్ధం కాగా వినియోగదారులు వ్యతిరేకించారు. పలు చోట్ల ఆందోళనలు చేయడం, అధికారులు వస్తే నిరసనలు తెలపడంతో ఆ శాఖ ప్రస్తుతానికి ఏసీడీ బిల్లుల వసూలును వాయిదా వేసినట్లు సమాచారం ఉమ్మడి జిల్లాలో 6.90 లక్షల గృహావసర కనెక్షన్లు ఉన్నాయి. రోజుకు 5.104 మిలియన్ యూనిట్ల కరెంటు వినియోగం అవుతోంది. గతంతో పోలిస్తే వాడకం పెరుగుతుండటంతో ఆ శాఖ అదనపు విద్యుత్తును వాడుకుంటున్న వినియోగదారులపై దృష్టి సారించింది. అదనపు విద్యుత్తు వాడకానికి బిల్లు చెల్లిస్తున్నా.. అదనంగా వాడుకునే ప్రతి యూనిట్‌కు పలు ఛార్జీల పేరిట వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఛార్జీల పెంపుతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారుల నుంచి తాజాగా ఏసీడీ పేరిట బిల్లులో వేసి వసూలు చేసేందుకు జనవరి నుంచి సిద్ధం అయ్యారు. ఏసీడీ ఛార్జీల పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమవడంతో ఉత్తర్వులు ఉపసంహరించుకున్నట్లు సమాచారం. తొలుత 300 యూనిట్లు దాటిన వినియోగదారులకు మాత్రమే ఏసీడీ ఛార్జీ వస్తుందని అధికారులు ప్రకటించినా అంతకంటే తక్కువ వచ్చిన వారి బిల్లులోనూ ఏసీడీ భారం మోపారు. రూ.500 నుంచి రూ.5 వేల వరకు వినియోగించుకునే వారిపై భారం వేయడంతో ప్రజా సంఘాలు, వినియోగదారులు భగ్గుమన్నారు. దాంతో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏసీడీ మొత్తాన్ని రద్దు చేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు తాజాగా ప్రకటించారు. విద్యుత్తు బిల్లులను సక్రమంగా చెల్లించే వినియోగదారులు ఇవేమి పట్టించుకోకుండా నెల బిల్లుతో పాటు ఏసీడీ బిల్లు కూడా చెల్లించారు. ఒక ఆదిలాబాద్ జిల్లాలోనే 8,492 మంది లక్షలు చెల్లించారు.. మిగిలిన రెండు జిల్లాల్లోనూ చెల్లించిన మొత్తం రూ. 50 లక్షలకు పైగా ఉంటుంది. ఏసీడీ మొత్తం చెల్లించిన వినియోగదారులు పరిస్థితి ఏమిటనేది అయోమయంగా ఉంది. ఏసీడీ బిల్లులు రద్దు చేయడంతో ఇప్పటికే చెల్లించిన వినియోగదారులకు ఆ మొత్తం సర్దుబాటు అవుతుందని అధికారులు అంటున్నారు.



# భోజనంలో నాణ్యత.. వేతనాల్లో 'గౌరవం'



కొత్తగూడెం: పాతకొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాలయాల్లో సంయుక్తంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థులకు భోజనం తయారు చేసి వడ్డిస్తున్న ఏజెన్సీలు ఏళ్లుగా బిల్లుల సమస్యతో బాధపడుతున్నాయి. నిర్వాహకులు గౌరవ వేతనాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి మెనూ ఛార్జీలు పెంచుతూ నాణ్యమైన భోజనం అందించేలా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆపై తాజాగా భోజనాలు తయారు చేసే కార్మికుల గౌరవ వేతనాలను పెంచింది. గతంలో ఉన్న రూ.వెయ్యిని ఏకంగా రూ.3 వేలకు పెంచుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఉత్తర్వులు సైతం జారీ కావడం విశేషం. ఫిబ్రవరి నెల నుంచే ఉత్తర్వులు అమలులోకి రానున్నాయి. తద్వారా ఉమ్మడి ఖమ్మంలో 4,500 మంది కార్మికులకు లబ్ధి చేకూరనుంది. నిర్ణయంతో పాటు వేతనాలు సకాలంలో అందేలా చూడాలని వీరందరూ కోరుతున్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకుల మెనూ ఛార్జీలతో పాటు గౌరవ వేతనం పెంచడం కేంద్ర ప్రభుత్వం రూ.600, రాష్ట్ర ప్రభుత్వం రూ.400 వేతనంగా ఇచ్చేవి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే మరో రూ.2 వేలు అదనంగా ఇస్తోంది. కోడిగుడ్డు ధర గతంలో రూ.4గా ఉండగా.. మరో రూపాయి పెంచారు. ప్రతి నెలా గౌరవ వేతనాలు సకాలంలో చెల్లించాలి. మెనూ ఛార్జీలు పకడ్బందీగా విడుదల చేస్తే నాణ్యమైన భోజనం అందజేయడంలో ఇబ్బందేమీ ఉండదు. మార్కెట్‌లో నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ఎప్పటికప్పుడు పెంచుతూ వర్తింపజేయాలి. అప్పుడే నాసిరకం భోజన సమస్య పరిష్కారం అవుతుంది. గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచాలి. గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తే మరింత ప్రయోజనంగా ఉంటుంది.

# అలంకారప్రాయం.. కార్యాలయానికి తాళం..



కాగజ్‌నగర్:జిల్లాలో తూనికలు- కొలతల (లీగల్ మెట్రాలజీ) కార్యాలయం అలంకారప్రాయంగా మారింది. అధికారులతో పాటు సిబ్బంది సైతం అందుబాటులో ఉండటం లేదు. దీంతో తనిఖీలు మాట పక్కనపెడితే వినియోగదారులు ఫిర్యాదు చేద్దామని వచ్చినా కార్యాలయం తలుపులు నిత్యం మూసివేసి ఉండటంతో అసంతృప్తితో వెనుతిరుగుతున్నారు. వినియోగదారులకు నాణ్యమైన సరకులు అందుతున్నాయా? లేదా అని పర్యవేక్షించడం.. తూనికలు, కొలతల్లో జరిగే మోసాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం జిల్లా లీగల్ మెట్రాలజీ (తూనికలు-కొలతల) కార్యాలయం విధులు. ఎల్లప్పుడు ప్రజల్లో ఉండాల్సిన అధికారులు కనీసం కార్యాలయంలో కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో వ్యాపారుల మోసాలకు అడ్డూఅదుపు ఉండటం లేదు. తూనికలు కొలతల కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో? ఎప్పుడు మూస్తారో ఎవరికీ తెలియదు. అటెండరు, వాచ్‌మెన్, కార్యాలయం ఉద్యోగితోపాటు, వరంగల్‌కు చెందిన తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జి అధికారి నెలలో రెండుసార్లు వచ్చి పోతున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం వల్ల ఉద్యోగులు సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కనీసం పని వేళల్లో సైతం కార్యాలయం తలుపులు తీయడం లేదు. జిల్లాలోని 15 మండలాలు, కాగజ్‌నగర్ పురపాలిక ఉంది. జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌తోపాటు, సింగరేణి ఏరియాలోని రెబ్బెన, గోలేటి ఏరియాల్లో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉన్నాయి. హొటళ్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాల్స్, పెట్రోల్ పంపులు, వాహన షోరూంలకు కొదువలేదు. తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు నాసిరకం పరికరాలు, తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), రెబ్బెన తదితర ప్రాంతాల్లోని బంకుల్లో పెట్రోలుకు బదులు నీళ్లు పోశారంటూ గతంలో పలువురు వినియోగదారులు ఆందోళన చేపట్టారు. కొన్నిచోట్ల పెట్రోల్ తక్కువగా పోస్తూ మోసగిస్తున్నారని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదనే ఆరోపణలున్నాయి. అయినా తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు. కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయం పాత తహసీల్దార్ కార్యాలయం పై అంతస్తులో కొనసాగుతోంది.

# జాబ్‌కార్డు అనుసంధానమైతేనే వేతనం

### - ఉపాధి' కూలీల అవస్థలు

తాంసి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఇచ్చిన జాబ్‌కార్డుకు వారి బ్యాంకు ఖాతా అనుసంధానమైతేనే వేతనం జమవుతోంది. ఈ విధానాన్ని ఫిబ్రవరి 1 నుంచి తప్పనిసరి చేయడంతో చాలా మంది కూలీలు పనులకు దూరమవుతున్నారు. ఇప్పటి వరకు ఆధార్ అనుసంధానంతో కూలీలకు సొమ్ము చెల్లింపులు చేసే వారు. ప్రస్తుతం జాబ్‌కార్డుకు బ్యాంకు ఖాతా అనుసంధానమైతేనే వారికి ఆ ఖాతాలో సొమ్ము జమవుతోంది. పల్లెల్లో వ్యవసాయ పనులు ముగియడంతో ఫిబ్రవరి నెల నుంచి ఉపాధి హామీ పథకానికి కూలీలు ఎక్కువగా హాజరవుతారు. కానీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు తీవ్ర అడ్డంకిగా మారాయి. జనవరి నెలాఖరు వరకు జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగింది. ఇంకా 10,433 మంది కూలీలు అనుసంధానం చేసుకోలేదు. ఇప్పుడు మళ్లీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానంతో పాటు బ్యాంకు ఖాతా కూడా అనుసంధానం చేయాలనే నిబంధన పెట్టారు. ఈ ప్రక్రియ పూర్తికాకపోతే సంబంధిత కూలీలు పని చేసినా వేతనం రాదు. దీంతో రోజురోజుకు పని ప్రదేశాల్లో కూలీల హాజరు తగ్గిపోతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రతి పంచాయతీ నుంచి ప్రస్తుతం రోజు 50కి పైగా మంది కూలీలు హాజరు కావాలి. 20 మందికి మించి పనులకు రావడం లేదు. కొన్ని పంచాయతీల్లో అసలే రావడం లేదు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు కూలీలకు ఇబ్బందిగా మారుతున్నాయి. కూలీలకు రెండు నుంచి మూడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. వివిధ అవసరాల కోసం బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద నేరుగా లబ్ధిదారు ఖాతాలకు



సొమ్ము జమ చేస్తున్నారు. సదరు బ్యాంకు ఖాతాకు ఎక్కువ మంది ఆధార్ కార్డును అనుసంధానం చేసుకున్నారు. జాబ్‌కార్డు పొందిన సమయంలో ఇచ్చి న బ్యాంకు ఖాతాకు చాలా మంది ఆధార్ అనుసంధానం చేసుకోలేదు. దీంతో ఇప్పుడు ఆయా కూలీలకు పని చేసినా సొమ్ము జమ కాని పరిస్థితి నెలకొంది. ఈ ప్రక్రియ పూర్తిచేయాలంటే చాలా సమయం పడుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం నత్తనడకన కొనసాగుతోంది.
జిల్లా వ్యాప్తంగా 25శాతం కూలీలకే బ్యాంకు ఖాతాలు అనుసంధానం కావడంతో వారు మాత్రమే పనులకు రావాల్సి ఉంది. మిగతావారు ఉపాధికి కొన్ని రోజులు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. ఉపాధి హామీ పథకాన్ని ఎన్ఐసీ పరిధిలోకి తీసుకువచ్చిన తర్వాత మార్గదర్శకాలు, నిబంధనలు కఠినతరం చేశారు. పనుల ఎంపిక నుంచి సొమ్ము చెల్లింపుల వరకు పూర్తిగా పారదర్శకంగా జరిగేలా మార్పులు తీసుకొచ్చారు. ఇందుకు తగినంత గడువు ఇవ్వకుండా వెంటనే అమలు చేస్తుండటంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

# తారు లేచినా.. తీరుమారని పనులు

ఆసిఫాబాద్:ఏడు సంవత్సరాల క్రితం మంజూరైన రెండు వరుసల రోడ్డు అది. గుత్తేదారు, నేతలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. రహదారంతా పరుచుకున్న కంకరతో, రాళ్లబాటల్లో ప్రజలు ఇన్నాళ్లు అష్టకష్టాలు పడ్డారు. అనంతరం నిధుల కొరతతో రెండు వరుసల రహదారి కాస్త ఒకే వరుసగా మారింది. ఎట్టకేలకు ఆ పనులను ప్రారంభించిన గుత్తేదారు నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారుతోంది. తిర్యాణి మండలంలో ఒకవైపు పనులు జరుగుతుండగానే రహదారి పెళ్లలుగా ఊడిపోతోంది. ఇవేం పనులని ప్రజలు ప్రశ్నించినా.. గుత్తేదారు తీరు మారడం లేదు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పనులు కానిచ్చేస్తున్నాడు. జిల్లాలో చాలాచోట్ల రోడ్ల పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. దీంతో వేసిన మూడునెలలకే గుంతలు ఏర్పడి ప్రయాణ కష్టాలు షరా మామూలు అవుతున్నాయి. జిల్లా కేంద్రం నుంచి తిర్యాణి వరకు 30 కిలోమీటర్ల మేర రెండు వరుసల రహదారికి రూ.32 కోట్లు మంజూరయ్యాయి. 2016లో పనులు ప్రారంభం కాగా, ఆగుతూ.. సాగుతూ.. 19 కిలోమీటర్ల పనులు పూర్తి చేశారు. మంచిర్యాల జిల్లా తాండూరు మీదుగా తిర్యాణి నుంచి లింగాపూర్, సిర్పూర్(యు) జైనూర్ వరకు మరోవైపు ఆసిఫాబాద్ వరకు అనుసంధానించేలా చేపట్టిన ఈ మార్గంలో వందలాది గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రోడ్డు ఏళ్లుగా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదనంగా నిధులు కేటాయించడంతో ఎట్టకేలకు మొదలైన పనులు అత్యంత నాసిరకంగా చేయడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ ఐటీడీఏ,డీఎంఎఫ్‌టీ (డిస్ట్రిక్ మినరల్ ఫండ్) నిధులతో తారురోడ్లు వేస్తున్నారు.ఏశాఖ రోడ్డు చూసినా..నిర్మాణం పూర్తయిన రోజుల వ్యవధిలోనే రోడ్డు నిలువునా చీలిపోయి, గుంతలు పడుతోంది. వాంకిడి మండల కేంద్రం నుంచి నార్లపూర్ వరకు మూడు కిలోమీటర్ల రహదారి రూ.2 కోట్లతో వేయగా, రెండేళ్ల వ్యవధిలోనే ధ్వంసమైంది. క్రాస్‌రోడ్డు నుంచి ఇందాని వరకు నిర్మించిన రోడ్డుది ఇదే దుస్థితి. 9 కిలోమీటర్ల రోడ్డులో కేవలం 4 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారు.



# స్థలాలు లేక.. ఆగిన నిర్మాణాలు

### - కాగితాలకే పరిమితమైన ఎస్సీ కమ్యూనిటీ భవనాలు



తలమడుగు: గ్రామీణ ప్రాంతాల్లో దళితులు సమావేశాలతోపాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిం చుకునేందుకు ప్రభుత్వం మంజూరుచేసిన కమ్యూనిటీ భవనాలు స్థలాల కొరత కారణంగా నిర్మాణాలు జరగడం లేదు. అయిదేళ్ల కిందట మంజూరైన రూ.కోట్ల నిధులు కాగితాలకే పరిమితమయ్యాయి. కొన్ని చోట్ల భవనాల నిర్మాణ పనులు పునాది దశలోనే ఉండగా.. భూమిని గుర్తించిన చోట పనులు చేపట్టేందుకు నిధుల్లేకుండా పోయాయి. జిల్లాలోని బేల, తలమడుగు, గుడిహత్నూర్, బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండల కేంద్రాలకు ఒక్కో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.25 లక్షల చొప్పున 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అప్పటి నుంచి స్థలాల కొరత వేధిస్తోంది. కొన్ని చోట్ల టెండర్లు పిలిచినా నిర్ణీత సమయం పూర్తికావడంతో రద్దయ్యింది. స్థలాల ఎంపికపై ఆయా శాఖల అధికారులను దళితులు కలిసి విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో నిర్మాణ పనులు ముందుకుసాగలేదు. గ్రామాల్లో ఎస్సీ కమ్యూనిటీ భవనాల కోసం ప్రభుత్వం రూ.7.50 లక్షల చొప్పున మంజూరు చేసింది. మావల మండలం దస్నాపూర్, ఆదిలాబాద్ మండలం భీంసరి, మావల, సాంగ్వి తదితర ప్రాంతాల్లో స్థలాలు లేక నిర్మాణాలు ప్రారంభం కాలేదు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరికొద్ది రోజుల సమయం ఉండటంతో నిధుల వినియోగంపై అయోమయం నెలకొంది. ఇటీవల ఈ పనులపై ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణ దశలో ఉన్న పనులు ఎందుకు ముందుకుసాగడం లేదు అని ప్రశ్నించగా ప్రస్తుత ధరల దృష్ట్యా మంజూరైన నిధులు సరిపోవడం లేదని బదులిచ్చారు. నిర్మాణ సామగ్రి ధరలు, ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో నిర్మాణాలకు నిధులు మరింత పెంచాలని జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఇక్కడ కనిపిస్తున్న చిత్రం తలమడుగులోనిది. ఎస్సీ కమ్యూనిటీ భవనం లేక సమావేశాలతో పాటు మహానుభావుల జయంతి వేడుకలను గ్రామంలోని ఇంటి ఆవరణ, చెట్లకింద నిర్వహిస్తున్నారు. తలమడుగు మండల కేంద్రానికి రూ.25 లక్షలు మంజూరైనా స్థలాల కొరత కారణంగా ఆరేళ్లుగా నిర్మాణం చేపట్టడం లేదు. తాంసి మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనం ఇది. అన్ని వసతులను సమకూర్చుకున్నారు. ప్రతి నెల సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. దళితులకు సంబంధించిన శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతోంది.

# నిర్ధారణకు ఎన్నాళ్లో నిరీక్షణ!



పెద్దపల్లి:వ్యాధి నిర్ధారణ పరీక్షల విషయంలో ప్రైవేటు కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రైవేటు కేంద్రాల్లో స్కానింగ్‌లు, ల్యాబ్‌ల పేరిట వ్యాధి నిర్ధారణ పరీక్షలకు రూ.వేలల్లో వసూలు చేస్తుండటంతో జేబులు గుల్లవుతున్నాయి. జిల్లాసుపత్రిలోనే ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం టి-డయాగ్నోస్టిక్ సెంటర్ పేరిట దాదాపు రూ.6 కోట్ల నిధుల వరకు కేటాయించి 54 రకాలైన పరీక్షలను ఉచితంగా చేసి వ్యాధి నిర్ధారణ కొన్ని గంటల్లోనే తేల్చేలా కార్యక్రమం రూపొందించింది. థైరాయిడ్, క్యాన్సర్, లిపిడ్ ప్రొఫైల్ వంటి విలువైనవి కూడా ఇందులో నిర్వహిస్తారు. మిగితా జిల్లాలతో పోల్చుకుంటే పెద్దపల్లిలో ఈ కేంద్రం ద్వారా అందించే సేవలు మరింత ఆలస్యం కానున్నాయి. జిల్లాసుపత్రి ఆవరణలోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుండగా ప్రస్తుతం మొదటి అంతస్తు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనుల పూర్తికి ఇంకో రెండు నెలలు పట్టే అవకాశముంది. నిత్యం జిల్లావ్యాప్తంగా గోదావరిఖని ప్రాంతీయ ఆసుపత్రి, పెద్దపల్లి జిల్లాసుపత్రి, మంథని, సుల్తానాబాద్ ఆసుపత్రుల్లో నిత్యం వేలల్లో ఓపీ సేవల కోసం వస్తున్నారు. వ్యాధినిర్ధారణ పరీక్షల కోసం రామగుండంలో 55, పెద్దపల్లిలో 20, మంథనిలో 5, ధర్మారంలో 2, కమాన్‌పూర్‌లో 2.. ఇలా మొత్తం 85 మెడికల్ ల్యాబులు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలున్నాయి. ఇందులో కనీస రుసుము రూ.200 నుంచి రూ.10 వేలకు పైగా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు వసూలు చేస్తున్నారు.

# అమల్లోకి వచ్చిన వన్ నేషన్.. వన్ రేషన్



మిర్యాలగూడ : ఉపాధి, బతుకుదెరువు కోసం ప్రజలు దేశంలోని పలు రాష్ట్రాలకు వలస వెళ్తుంటారు. అలా వలస వెళ్లిన వారు రేషన్ బియ్యం తమ సొంత ప్రాంతంలోనే తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో వారు బియ్యం తీసుకోలేక పోయేవారు. వారి కోటా బియ్యం సంబంధిత రేషన్ డీలర్ పక్క దారి పట్టించే అవకా శం సైతం ఉంది. అయితే వీటిని నివారించేందుకు కేంద్రం 'వన్ నేషన్..వన్ రేషన్' పథకాన్ని తీసుకొచ్చింది. మూడేళ్ల క్రితమే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ.. సాంకేతిక కారణాలతో ఉమ్మడి జిల్లాలో జనవరిలో ప్రయోగాత్మకంగా.. ఫిబ్రవరి నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది. రాష్ట్ర పరిధిలో ఏ ప్రాంతంలో ఉన్న వారైనా వారు ఉన్న చోటే బియ్యం తీసుకునే సదుపాయం ఇప్పటికే అమల్లో ఉంది. పలు పనుల నిమిత్తం ఉమ్మడి జిల్లా నుంచి ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు వలస వెళ్తుండగా..బీహార్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఏపీ తదితర ప్రాంతాల నుంచి ఉమ్మడి జిల్లాలోని వివిధ పట్టణాలకు వలస వస్తుంటారు. భవన నిర్మాణం, మగ్గం పని, పరిశ్రమల్లో పని చేసే వలస కార్మికులు ఉమ్మడి జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. అయితే వీరికి రేషన్ కార్డులు ఉన్నప్పటికీ బియ్యం తీసుకోలేక.. బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. వన్ నేషన్..వన్ రేషన్‌తో వలస వాదుల కష్టాలు తీరనున్నాయి. ఇతర రాష్ట్రాల వారు బియ్యం తీసుకోవాలంటే జాతీయ ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. రేషన్ దుకాణంలో ఈ– పోస్ యంత్రంలో వలస వాదుల ఆధార్ సంఖ్య నమోదు చేయగానే ఎన్ఎఫ్‌సీ కార్డు పూర్తి వివరాలు వస్తాయి. వివరాల ఆధారంగా డీలరు బియ్యం అందిస్తారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో మొత్తం 10,08,045 రేషన్ కార్డులు ఉండగా.. ఫిబ్రవరి నెలకు సంబంధించి 16,344.57 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. కార్డుల్లోని ఒక్కో యూనిట్‌కు కేంద్రం ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తుంది. వన్ నేషన్..వన్ రేషన్ పథకం కింద ప్రయోగాత్మకంగా నల్గొండ జిల్లాలో మొత్తం 20 మంది ఇతర రాష్ట్రాల కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశారు. ప్రస్తుతం కేంద్రం ఈ ఏడాది డిసెంబరు వరకు బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుంది. వలస కార్మికుల సంక్షేమ కోసం ప్రవేశ పెట్టిన వన్ నేషన్.. వన్ రేషన్..పథకంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్ఎఫ్‌సీ కార్డు కలిగి ఉన్న ప్రజలు జిల్లాలో ఏ రేషన్ దుకాణంలోనైనా బియ్యం తీసుకోవచ్చు. ఈ అవకాశాన్ని వలస కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. గత నెలలో జిల్లాలో 20 మంది ఇతర రాష్ట్రాల కార్డు దారులకు బియ్యం పంపిణీ చేశాం. ఈ నెలలో సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు ఎక్కువ : కలెక్టర్



మోత్కూరు, : ఇంటర్‌లో విద్యార్థులు వృత్తి విద్యాకోర్సులు అభ్యసించడం వల్ల వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కలెక్టర్ పమేలాసత్పథి అన్నారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వృత్తి విద్యాకోర్సు ల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఇంటర్‌లో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (సీజీటీ), ఎంపీహెచ్‌డబ్ల్యూ, అకౌంట్స్ అండ్ ట్యాక్సేషన్, ఆఫీస్ అసిస్టెంట్ తదితర వృత్తి విద్యాకోర్సుల ద్వారా ఉపాధి పొందుతూ ఉన్నత చదువులు చదువుకోవచ్చన్నారు. కళాశాలలోని సీజీటీ కోర్సు విద్యార్థినులు కుట్టిన దుస్తులను మోత్కూరు ఇందిరానగర్ (కొత్తగూడెం) అంగన్‌వాడీ కేంద్రంలోని 16 మంది చిన్నారులకు పంపిణీ చేశారు. కళాశాలకు ప్రహరీలేదని, బాలురకు మూత్రశాలలు లేవని, ఉపకార వేతనాలు అందడంలేదని, గ్రామాల నుంచి తాము కళాశాలకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు రావడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ వచ్చారని, సమస్యలను ఆమె పరిష్కరిస్తారని, బస్సుల విషయమై ఆర్టీసీకి లేఖ రాశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇంటర్ జిల్లా అధికారి రమణి, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, తహసీల్దార్ షేక్ అహమ్మద్, ప్రిన్సిపాల్ ప్రభా జస్టీస్, ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఎసఎస ప్రోగ్రాం ఆఫీసర్ కడారు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గర్భిణులు ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు చేయించుకోవాలని కలెక్టర్ పమేలాసత్పథి సూచించారు. మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం అంగన్‌వాడీకేంద్రంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. గర్భిణులు ఐరన్, పోలిక్‌యాసిడ్, క్యాల్షియం మాత్రలు తీసుకోవడంలో రాష్ట్రంలో జిల్లా 1 నుంచి 5 స్థానాల్లో ఉండగా, సాధారణ ప్రసవాల విషయంలో మాత్రం రెడ్ జోన్‌లో ఉందన్నారు. ఒక్కసారి సిజేరియన్ ఆపరేషన్ చేయించుకుంటే ఆయుష్షు ఐదేళ్లు తగ్గుందన్నారు. అనంతరం చిన్నారికి అన్నప్రాశన, గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, బీసీ సంక్షేమ జిల్లా అధికారి పి.యాదయ్య, సీడీపీవో జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు. బుజిలాపురంలో 'కంటి వెలుగు' శిబిరాన్ని కలెక్టర్ పమేలాసత్పథి ఆకస్మికంగా సందర్శించారు. ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఎన్ని కళ్లద్దాలు ఇచ్చారు, పీహెచ్‌సీలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనే అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పీహెచ్‌సీ వైద్యాధికారి హేమంత్‌కుమార్‌ను ఆదేశించారు.

# ఆరుతడిపై ఆసక్తి చూపని రైతులు



జగిత్యాల : ఈ ఏడాది యాసంగి సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం కొంతమేర పెరిగింది. జిల్లాలో గత యేడాదితో పోలిస్తే రైతులు, వరి, మొక్కజొన్న, నువ్వు, శనగలను ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. మరో వైపు ఆరుతడి పంటల జోలికి పోలేదు. దీంతో ఆరు తడి సాగు విస్తీర్ణం పడిపోయింది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం యాసంగి లో అన్నిరకాల పంటలు కలిపి సుమారు 2.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, 3.33 లక్షలకు పైగా ఎకరాల్లో రైతులు సాగు చేశారు. గత యేడాది యాసంగి సీజన్‌తో పోలి స్తే వేల ఎకరాల మేర పెరిగింది. వర్షాకాలంలో వానలు సమృద్ధిగా కురవ డంతో జలాశయాలు చెరువులు, కుంటలు నిండుకున్నాయి. భూగర్భ జలా లు సమృద్ధిగా ఉండడంతో బోర్లు, బావుల్లో ఆశించిన మేర నీరు ఉంది. దీంతో వరి, మొక్కజొన్న, నువ్వు పంటలు ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ కాలువల నుంచి పంటలకు సాగునీరు విడుదల కావడంతో పంటలు కళకళల్లాడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా గత యేడాది యాసంగి సీజన్‌లో 2,72,632 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి పం ట 2,08,207 ఎకరాలు సాగు అయింది. మొక్కజొన్న 14,153 ఎకరాలు, గో దుమ 279 ఎకరాలు, చెరుకు 1,997 ఎకరాలు, జొన్న 764 ఎకరాలు, మ స్టర్డ్ 1,091 ఎకరాలు, నువ్వులు 29,202 ఎకరాలు, నల్ల పప్పు 5,258 ఎక రాలు, మిగిలిన వివిధ రకాల పంటలు 11,681 ఎకరాల్లో సాగు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత యేడాది యాసంగి సీజన్‌లో 3,33,320 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి పంట 2,94,482 ఎకరాలు సాగు అయింది. మొక్కజొన్న 27,550 ఎకరాలు, చెరుకు 561 ఎకరాలు, జొన్న 142 ఎకరాలు, మస్టర్డ్ 358 ఎకరాలు, నువ్వులు 7,982 ఎకరాలు, మిగిలిన వివిధ రకాల పంటలు 2,565 ఎకరాల్లో సాగు అవుతున్నాయి. జిల్లాలో వరి సాగు గణనీయంగా పెరిగింది. జిల్లాలో వరి, మొక్కజొన్న, నువ్వు పంటలకు డిమాండ్ ఉండడంతో మార్కెట్‌లో మంచి ధర వస్తోంది. దీంతో అత్యధికంగా ఇవే పంటలను రైతులు సాగు చేస్తున్నారు. గత యేడాది యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది ఆరు తడి పంటల సాగుకు ఆసక్తి కనపర్చడం లేదు. తద్వారా ఆ రు తడి పంటల సాగు విస్తీర్ణం గణ నీయంగా తగ్గింది. జొన్నలు, పప్పుది నుసులు, పొద్దు తిరుగుడు, వేరుశనగ తదితర పంటల సాగు క్షీణించా యి. మార్కెట్‌లో ఆరుతడి పంటల ధరలు నిలకడగా లేకపోవడంతో పా టు ప్రభుత్వం మద్దతు ధర కల్పించక పోవడం కూడా పంటలు సాగు చేయకపోవడానికి కారణమని అంటున్నారు. అలవాటుగా సులభంగా చే తికొచ్చే వరి, మొక్క పంటలను సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో వరి పంట గత యేడాదితో పోలిస్తే ఎక్కువ సాగైంది.

# పశువుల్లో వ్యాధి నివారణే లక్ష్యంగా చర్యలు



మంచిర్యాల : బ్రూసెల్లోసిస్ వ్యాధిని అరికట్టేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆయా మండలాల్లోని పశు సంపదను దృష్టిలో ఉంచుకొని క్యాంపులు నిర్వహిస్తున్నారు. బ్రూసెల్లోసిస్ అనేది బ్రూసిల్లా బ్యాక్టీరియా వల్ల ఏర్పడిన ఒక రకమైన అంటువ్యాధి. ఇది జంతువులకే కాకుండా మానవులపైనా ప్రభావం చూపుతుంది. ఈ బ్యాక్టీరియా కలుషిత ఆహారం, గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. పచ్చిమాంసం, శుద్ధి చేయని పాలలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. బ్రూసెల్లోసిస్ వ్యాధికారక సూక్ష్మజీవితో కలుషితమైన మేత మేయడం, నీరు తాగడం, వ్యాధిగ్రస్తమైన కోడెలు, దున్నలు ఆరోగ్యకరమైన ఆవులు, గేదెలను దాటినప్పుడు వీర్యం ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో ఐదో నెలలోనే గర్భం పోవడంతో పాటు గర్భాశయ సంబంధిత వ్యాధులు, జ్వరం రావడం, కీళ్లనొప్పులు, వృషణాల వాపు, మగ పశువుల్లో వంధత్వం కలగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బ్రూసెల్లోసిస్ సూక్ష్మజీవులు మనిషికంటి పొరల ద్వారా లేదా వ్యాధి సోకిన పశువుల పాలు, వెన్న, మాంసం తినడం వల్ల వ్యాప్తి చెందుతుంది. పురుషులకు ఈ వ్యాధి సోకితే వృషణాలు వాపు వచ్చి వీర్యం సక్రమంగా విడుదల కాక సంతానోత్పత్తి జరుగదు. మహిళలకు అబార్షన్ జరుగుతుంది. పిల్లలు పుట్టే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతాయి. జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్ర మం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాలుగు నుంచి ఎనిమిది నెలల వయసు న్న పెయ్య దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధికి టీ కాలతో పాటు గాలికుంటు వ్యాధి టీకాలు కూ డా వేయనున్నారు. జిల్లాలో 1,79,757 ఆవు లు, ఎద్దులు, లేగలుండగా, 1,05,798 బర్రె లు, దున్నలు, దూడలున్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే 5,20,731 మేకలు, 1,83,526 గొర్రెలతో పాటు 2259 పందులున్నాయి. ఆయా మండలాల్లోని పశు సంపద ఆధారంగా క్యాంపులునిర్వహి స్తున్నారు. వ్యాధుల విషయంలో పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలి. పశువుల పాకను పరిశుభ్రంగా ఉంచాలి. వ్యాధిగ్రస్త పశువును మంద నుంచి వేరు చేయాలి. బ్రుసెల్లోసిస్ అంటు వ్యాధి. ఇది పాడి పశువులు, జీవాలు, మేకలు, పందులతో పాటు మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది. వ్యాక్సిన్ పశువులకు వేసే సమయంలోనూ రక్షణ పరికరాలు వినియోగించాలి. లేని పక్షంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ఈ వ్యాక్సిన్ చుక్కలు మనిషి శరీరంపై పడితే బోద మాదిరిగా వాపులు వస్తాయి. సరైన సమయంలో టీకాలు వేయించడం వల్లే దీనిని నివారించవచ్చు. ఈ క్యాంపును పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి.

# బాల్యవివాహం.. భవితకు అడ్డంకి




సిరిసిల్ల : బాల్యవివాహాలు అమ్మాయిల భవితకు అడ్డంకిగా మారుతున్నాయి. అమ్మాయిలకు పెళ్లి వయస్సు రాక ముందే భారం దించుకునేందుకు కొంతమంది తల్లిదండ్రులు మూడుముళ్ల బంధం వేస్తున్నారు. లోకం పోకడ తెలియని వయసులో, ముక్కు పచ్చలారని పసితనంలో అమ్మాయిలకు పుస్తెల భారం పడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమ్మాయిలకు కొంతమంది తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తున్నారు. మైనార్టీ తీరకముందే అధికారులకు తెలియకుండానే ఎన్నో వివాహాలు జరిగిపోతున్నాయి. గిరిజన తండాల్లో సంప్రదాయల పేరుతో గుట్టు చప్పుడు కాకుండా వివాహాలు జరుగుతున్న వైనం. జిల్లాలో ఐసీడీఎస్, షీటీమ్, బాలరక్షభవన్ ప్రతినిధులు బాల్య వివాహాలను అడ్డుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. గడిచిన సంవత్సర కాలంలో 13 బాల్య వివాహాలను అడ్డుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో వెయ్యి మంది బాలురకు 942 మంది బాలికలే ఉన్నారు. బాలికల నిష్పత్తి రోజు రోజుకు తగ్గిపోతుండడంతో వయస్సుతో నిమిత్తం లేకుండానే కొందరు అబ్బాయిలు వివాహాలకు ముం దుకొస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐసీడీఎస్, చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారులు నిరంతరం నిఘా పెట్టి బాల్య వివాహాలను అడ్డుకుంటున్నా ఆగడం లేదు. పేదరికంలో ఉన్న కొందరు భారం దించుకోవడానికి డబ్బున్న వారి సంబం?ధాలు చూసి వయస్సు ఎక్కువ ఉన్నవారికి ఇచ్చి బాల్య వివాహాలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 16 ఏళ్ల అమ్మాయిని 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయడానికి సిద్ధమైన సందర్భాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలో గడిచిన ఐదేళ్లలో 51 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. 2017లో రెండు, 2018లో ఏడు వివాహాలను అడ్డుకుంటే 2019లో 11, 2020లో 11, 2021లో 7, 2022లో 13 వివాహాలను అడ్డుకున్నారు. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లి, చందుర్తి, వీర్నపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట తదితర మండలాల్లో కౌన్సెలింగ్ ద్వారా వివాహాలను వాయిదా వేసిన సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి, బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

# అరవై దాటినా ఆర్థిక భరోసా



సారంగాపూర్, : వృద్ధ మహిళలకూ ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాల్లో 18 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు మాత్రమే అవకాశం ఉండేది. 60 ఏళ్లు నిండిన వారిని గ్రూపుల నుంచి తొలగించేవారు. కాగా, వారిని కూడా ఇకపై కొనసాగించేలా నిర్ణయం తీసుకుంది. 60 ఏళ్లు నిండిన మహిళల వివరాలు సేకరించాలని జిల్లా సెర్ప్ అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. దీంతో సెర్ప్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ సర్వే చేస్తున్నారు. నేషనల్ రూరల్ లైవ్‌లీ మిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం గ్రూపులో కనీసం 10 మంది సభ్యులు ఉండాలి. అందుబాటులో ఉన్న బ్యాంక్ ఖాతా తెరవాలి. సంఘంలో చేరిన మహిళలు రెగ్యులర్‌గా సమావేశం నిర్వహించుకోవాల్సి ఉంటుంది. 1990 నుంచి పేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేశారు. 10 నుంచి 15 మందితో కూడిన సంఘాలు ఏర్పాటు చేసి వారితో బ్యాంకుల్లో పొదుపు చేయిస్తున్నారు. బ్యాంకుల ద్వారా రూ. లక్ష నుంచి రూ. 12 లక్షల వరకు రుణాలు ఇప్పిస్తూ మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. సాధారణంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరడానికి 18 ఏళ్ల పైబడిన వారు అర్హులు. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లా సమైక్య, 67 మండల సమైక్య, 1923 గ్రామ సమైక్య, 41,046 స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. ఇందులో 4,40, 246 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉండి 60 ఏళ్లు నిండిన తరువాత తొలగించిన మహిళల వివరాలు సెర్ప్ నుంచి డీఆర్డీవోకు అందాయి. మరోవైపు గ్రామాల్లో కూగా సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో 60 ఏళ్లు పైబడిన వారికి సంబంధించి తుది గైడ్‌లైన్స్ రావాల్సి ఉంది. ప్రస్తుత సంఘంలో ఉన్న సభ్యులకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నారు. ఆయా డబ్బులతో అనేక మంది సొంతంగా కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ, టైలరింగ్, ప్లేట్ల తయారీ, జిరాక్స్ సెంటర్, కూరగాయలు, మెడికల్ దుకాణాలు, గొర్రెలు, మేకలు, పాడిపశువులు, బ్యాంగిల్ స్టోర్స్, ఆలు చిప్స్, మెకానిక్ దుకాణాలు, పచ్చడిల తయారీ, చిరువ్యాపారాలు, హోటల్స్, వర్మి కంపోస్టు తదితర వ్యాపారాలు చేస్తున్నారు. 60 ఏండ్ల పైబడిన వారు వారికి తోచిన వ్యాపారం చేసుకునే వీలు కలుగుతుంది. మలి వయస్సులో ఆర్థిక భరోసాకు ప్రభుత్వ నిర్ణయం దోహద పడుతుంది. 60 ఏండ్ల పైబడిన వారికి ఇది మంచి అవకాశం. గతంలో ఉన్నా కొన్ని కారణాలతో అధికారులు తొలగించిన్రు.

# సర్పంచుల ఆవేదన పట్టించుకోరా?



వీర్నపల్లి, : అప్పులు తెచ్చి, బంగారు నగలను తాకట్టుపెట్టి అభివృద్ధి పనులు చేస్తే సర్పంచుల ఆవేదనను పట్టించుకోరా? అని మండల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ మాలోతు భూల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందు వైస్ ఎంపీపీ ఈసంపల్లి హేమ భర్త దేవేందర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ని సర్వసభ్య సమావేశాలు నిర్వహించిన కాగితాలు మారుతున్నాయే తప్ప సమస్యలు పరిష్కారం కావడంలేదని శాంతినగర్ సర్పంచ్ కముటం మల్లేశం మండిపడ్డారు. సమస్యలను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న నాథుడే లేడనప్పుడు సభలో పాల్గొనడం ఎందుకని సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు. అనంతరం అడవిపదిర సర్పంచ్ ఎడ్ల సాగర్, వీర్నపల్లి సర్పంచ్ దినకర్ అభివృద్ధి చేసిన పనుల బిల్లులను ఇంకెన్నడు మంజూరు చేస్తారని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు బిల్లులు రాక పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఏడాదికిపైగా చేసిన పనుల బిల్లులు నిలిచిపోయాయని, అధికారుల ఒత్తిడి మేరకు అప్పులు చేసి పనులు పూర్తి చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదని అన్నారు. అనంతరం ఎంపీటీసీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు సరైన విద్యుత్‌ను అందించాలన్నారు. మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులోకి తేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. మండలంలోని సర్పంచులకు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ప్రత్యేక కృషి చేస్తామని ఎంపీపీ మాలోతు భూల అన్నారు. సర్పంచ్‌లు ఆందోళన చెందవద్దని, మంత్రి కేటీఆర్ సహకారంతో మండలం అభివృద్ధి దిశలో ముందుందని అన్నారు

# అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు



కరీంనగర్ : అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాగు కోసం కేటాయించిన భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నా అవేమీ పట్టనట్లు నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం, అధికారుల చేతివాటంతో కోట్లాది రూపాయల అసైన్డ్ భూమి కబ్జాకు గురవుతోందనే విమర్శలు వస్తున్నాయి. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిని ఆనుకుని పెద్ద సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కమాన్‌పూర్ శివారులోని సర్వేనెంబర్లు 116, 117, 120 123, 124లో ప్రభుత్వ భూమిఉంది. ఈ సర్వే నెంబర్లలో ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేస్తున్నారు. కమాన్‌పూర్ శివారులోని అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. కమాన్‌పూర్ శివారులోని సర్వేనెంబర్ 116లో ఉన్న అసైన్డ్ భూమిలో పెద్ద సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. 2006సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు జారీ చేసిన జీవోల ఆధారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే

ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమాన్‌పూర్ శివారులోని కరీంనగర్–వేములవాడ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్నతూంకుంటకు తూట్లు పడుతున్నాయి. 120సర్వేనెంబర్‌లో ఉన్నతూంకుంటలో అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. కళ్లెదుటే నిర్మాణాలు యథేచ్ఛగా సాగిస్తున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

# పట్టు రైతుల పోరుగుబాట

కుప్పం:జిల్లాలో రైతులు ప్రతినెలా వేలాది టన్నుల పట్టు ఉత్పత్తి చేస్తున్నారు. పట్టు గూళ్ల విక్రయాలకు ప్రభుత్వం తరఫున కుప్పం, పలమనేరు, మదనపల్లెలో మార్కెట్లున్నా కొనుగోళ్లు నామమాత్రమే. రీలర్లు ముందుకు రాకపోవడంతో ఆశించిన మేరకు కొనుగోళ్లు జరగడం లేదని అధికారులు అంటున్నారు. ఆయా మార్కెట్‌లకు తీసుకెళ్లిన రైతులు.. చాలా సందర్భాల్లో కొనుగోళ్లు లేక.. వెటనుదిరిగి కర్ణాటక బాట పట్టిన సందర్భాలు లేకపోలేదు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల్లో పట్టు సాగును చేపడుతున్న రైతుల్లో దాదాపు 80 శాతం కర్ణాటక మార్కెట్‌లను ఆశ్రయిస్తున్నారు. కుప్పం, పలమనేరు పరిసర ప్రాంతాల రైతులు.. వంద కి.మీ. దూరంలోని కోలార్, 140 కి.మీ. దూరంలోని శిల్లగట్ట, 250 కి.మీ. దూరంలోని రామనగర మార్కెట్‌లలో పట్టు గూళ్లను తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పట్టు పురుగుల చాకీ కేంద్రాలు నిర్వహణ భారంతో దాదాపు దశాబ్దం కిందటే మూతపడ్డాయి. కొన్నింటిని ప్రైవేటుకు అప్పగించినా కొన్నాళ్లకే మంగళం పలికారు. జిల్లా రైతులు చాకీ కట్టిన పట్టు పురుగుల కోసం స్థానికంగా ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయించినా అరకొరగా పురుగులు లభిస్తున్నాయని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో చాకీ పురుగుల నాణ్యత లేకపోవడం పట్టు దిగుబడిపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో కర్ణాటకలోని మైసూరు, తమిళనాడులోని కోయంబత్తూరు చాకీ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. గతంలో పట్టు రైతులకు అనేక రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రభుత్వం ద్వారా అందేవి. ప్రస్తుతం ఆ ఊసే లేకపోవడంపై రైతులు పెదవి విరుస్తున్నారు. బైవోల్టిన్ పట్టు గూళ్లు కిలోకు రూ.50 వంతున సర్కారు ప్రోత్సాహం నాలుగేళ్లుగా అందడం లేదు. వీ-1 మల్బరీ సాగుకు రాష్ట్ర ప్రభుత్వ రాయితీ



ఇవ్వడం లేదు. పట్టుసాగు షెడ్ల శుభ్రత కిట్లు అందడం లేదు. ఆధునిక షెడ్ల నిర్మాణం రాయితీ కూడా ఆగిందని రైతులు వాపోతున్నారు. శాంతిపురం మండలం తుమ్మిశి కొత్తూరుకు చెందిన రైతు శ్రీనాథ్ పట్టు సాగులో అవసరాల కోసం పొరుగున తమిళనాడు, కర్ణాటకను ఆశ్రయిస్తున్నారు. ప్రతినెలా తమిళనాడులోని కోయంబత్తూరు సమీప అగరం ప్రాంతానికి వెళ్లి చాకీ పురుగులు కొనుగోలు చేస్తున్నారు. దాదాపు 800 కి.మీ. రాకపోకల వల్ల వ్యయప్రయాసలు తప్పడం లేదు. కర్ణాటకలోని మైసూరు కిరణ్‌గిరి, జగదీష్ చాకీ కేంద్రాల నుంచి పురుగులు కొనుగోలు చేయాలన్నా.. 600 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సిందే. ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రతిపాదనలను పంపాం. ప్రతి రైతుకూ పట్టు సాగు షెడ్డు శుభ్రత కోసం ఏడాదికి రూ.3,750 ప్రభుత్వం ఇచ్చే విధంగా నివేదికలను అందజేశాం. బైవోల్టిన్ పట్టుకు రూ.50 ప్రోత్సాహకం కోసం ప్రతినెలా లబ్ధిదారుల వివరాలు పంపుతున్నాం.

# జీతాల్లేవు.. ఆవేదనే మిగిలింది..!

## - పదో తేదీ వచ్చినా ఉపాధ్యాయులకు అందని వేతనాలు - రుణ వాయిదాల తేదీలు మార్చాలని బ్యాంకులకు వినతులు - నిరసన దీక్షలకు ఏపీటీఎఫ్ పిలుపు




అమరావతి: ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతం ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నారు. పదో తేదీ వచ్చినా ఇప్పటికీ చాలామందికి జీతాలు రాలేదు. ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పట్లేదు. జీతం చేతికి అందిందంటే.. అదో పెద్ద పండగలా తయారైంది. ఏ ఉద్యోగికైనా ప్రతినెలా రుణవాయిదాలు, ఇతర ఖర్చులు ఉంటాయి. వీటికి నిర్దిష్ట తేదీ పెట్టుకుంటారు. ప్రభుత్వం ఎప్పుడు జీతం ఇస్తుందో తెలియని పరిస్థితుల్లో ఇలాంటివారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ రుణవాయిదా తేదీ మార్చాలని వైయస్‌ఆర్ జిల్లా జమ్మలమడుగులో బ్యాంకు మేనేజర్‌కు ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎవరికైనా జీతం వస్తే సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. దీనికి గ్రూపుసభ్యులు 'మీరు అదృష్టవంతులు' అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన ఓ ఉపాధ్యాయుడు గృహ, వ్యక్తిగత రుణ వాయిదాలను ప్రతినెలా రూ.50వేల వరకు చెల్లించాల్సి ఉండగా.. జీతం రాకపోవడంతో గత నెల పొదుపు చేసిన రూ.30వేలతో పాటు రూ.20వేలకు చెక్కు ఇవ్వగా అది బౌన్స్ అయింది. ఇప్పుడు ఆయన జరిమానా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది పరిస్థితి ఇలాగే ఉంది. పిల్లల ఫీజులు, పాలవాడికి, కుటుంబ అవసరాలకు అప్పులు చేస్తున్నారు. కొందరు ఈఎంఐలు చెల్లించేందుకు బయట వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. ప్రభుత్వోద్యోగి ముఖంలో చిరునవ్వు కనిపిస్తేనే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, ఉద్యోగులకు రావాల్సినవన్నీ సరైన సమయానికి వచ్చేలా చేస్తానని ప్రతిపక్ష నేతగా జగన్ అనేక సభల్లో హామీలు ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అసలు జీతమే సమయానికి రావట్లేదని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉందని సీఎం జగన్ ప్రకటించినా జీతాలు చెల్లించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య-257 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజుల, భానుమూర్తి ప్రశ్నించారు. జీతాలివ్వకపోవడానికి కారణమేంటో చెప్పాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ డిమాండు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే ఉపాధ్యాయులకు జీతాలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం ప్రశ్నించారు. వెంటనే జీతాలు చెల్లించాలని స్కూల్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి డిమాండు చేశారు. జనవరి నెల జీతం కోసం జిల్లా, పాత తాలూకా కేంద్రాల్లో శనివారం నుంచి నిరసన దీక్షలు చేపడుతున్నాం. జీతాలు రాకపోవడంతో వైద్యం, పిల్లల ఫీజులు, బ్యాంకు రుణాల చెల్లింపులకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెలా జాప్యం జరుగుతుండడంతో ఉపాధ్యాయులు అపహాస్యానికి, అగౌరవానికి గురవుతున్నారు. చలో విజయవాడ తర్వాత ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు ఎక్కువయ్యాయి. ప్రతినెలా ఉపాధ్యాయులకు జీతాలు ఆలస్యంగా వేయడం వెనుక ఆంతర్యం ఏంటి? ఆలస్యంగా జీతాలు వేయడం వల్ల ఆర్థికంగా దెబ్బతిని, ఉపాధ్యాయులు కుంగిపోతారని ప్రభుత్వ భావిస్తున్నట్లు ఉంది.

# రవాణా బండి.. నడిచేదెలాగండి!

రాజమహేంద్రవరం:రవాణా వాహనాలపై అదనపు పన్నుభారం పడనుంది. త్రైమాసిక పన్ను 25 నుంచి 30 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవడంపై వాహన యాజమానుల్లో ఆందోళన నెలకొంది. కొవిడ్ కారణంగా ఇప్పటికే రవాణా రంగం కుదేలైంది. చమురు ధరలు, హరితపన్ను, ఫిట్‌సెస్ ఛార్జీలతో భారంగా సాగుతున్న రవాణా రంగంపై ఇప్పుడు త్రైమాసిక పన్ను పెంచడం సరికాదని రవాణా వాహన యాజమాన్య సంఘాల నాయకులు అంటున్నారు. ఆరు టైర్ల లారీకి ప్రస్తుతం చెల్లిస్తున్న త్రైమాసిక పన్నుకు అదనంగా మరో 26.14 శాతం, పది టైర్ల లారీకి 27.5 శాతం, 12, 14 టైర్ల లారీలకు 28 శాతం వరకు పెంచేందుకు, కాంట్రాక్టు క్యారియర్ బస్సులపై సీటుకు రూ.250 వరకు పెంచేందుకు ఇటీవల ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది అమలులోకి వస్తే జిల్లాలో ఇటు సరకు రవాణా, అటు ప్రజారవాణా వాహనాలపై ఏటా సుమారు రూ.20 కోట్ల వరకు అదనపు భారం పడుతుందని రవాణా వాహన యాజమాన్య సంఘాల నాయకులు చెబుతున్నారు. జిల్లా పరిధిలో అన్ని రకాల వాహనాలు కలిపి 4.58 లక్షలు ఉండగా వీటిలో సరకు, ప్రయాణికుల రవాణా వాహనాలు 59,023 ఉన్నట్లు రవాణా అధికారులు చెబుతున్నారు. గతంలో అన్ని వాహనాలకు హరిత పన్ను రూ.200 ఉండేది. గతేడాది ప్రభుత్వం దీనిని భారీగా పెంచేసింది. సామర్థ్యం, వాహన కాలపరిమితికి అనుగుణంగా వివిధ రవాణా వాహనాలకు కనిష్ఠంగా రూ.వెయ్యి నుంచి గరిష్ఠంగా రూ.20



వేల వరకు పెంచేయడం, ఫిట్‌సెస్ ఛార్జీలు కూడా గతంలో కంటే పెంచడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లారీల నిర్వహణ మరింత భారంగా మారిందంటూ వాటి యజమానులు గగ్గోలు పెడుతున్నారు. నెలలో రెండు, మూడు కిరాయిలు దొరకడమే కష్టమవుతున్న తరుణంలో పెరిగిన వాహన పన్నులు చెల్లించడానికి సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. ఒక్కో వాహనానికి ఏటా వివిధ పన్నులు, పర్మిట్ల రుసుముల రూపేణా రూ.లక్షకు పైగానే ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోందని, వీటితోపాటు బీమా, వాహన మరమ్మతులకు మరో రూ.1.50 లక్షల వరకు అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్, క్లీనర్ వేతనాలు, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించే సరికి లారీ ఓనర్‌కు మిగిలేది ఏమీ లేకపోగా అప్పులు చేయాల్సి పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై అక్రమ కేసులు రద్దు చేస్తాం:లోకేశ్

పెనుమూరు,: శ్రీరంగరాజపురం మండలంలోని పుల్లూరు పంచాయతీ కాపుకండ్రిగలో లోకేశ్ దళితులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తిరుమలలో జరిగిన ఓ కార్యక్రమంలో అగ్రవర్ణాల వారు కుర్చీల్లో కూర్చుంటే ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చేతులు కట్టుకొని వెనుక వరుసలో నిల్చోవడం దారుణమన్నారు. నియోజకవర్గ పరిధి ఓ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి, దళిత మహిళ వైకాపా నేతల అవినీతిని ప్రశ్నిస్తే, ఆమె ఓ గదిలో దుస్తులు మార్చుకుంటుంటే రహస్యంగా సెల్‌లో చిత్రీకరించి వైకాపా నేతలు వేదింపులకు గురిచేసినట్లు ఆరోపించారు. ముఖాముఖిలో పలువురు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానమిచ్చారు. 'చంద్రబాబు సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ నిధులు ఏ శాఖకు మళ్లించం. పూర్తిగా వారికే కేటాయిస్తాం. ఎస్సీ, ఎస్టీలపై ప్రస్తుత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు తొలగిస్తాం. వారిపై దాడుల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. తెదేపా ప్రభుత్వ హయాంలో పక్కా ఇళ్ల బకాయిలన్నీ విడుదల చేస్తాం. పెండింగ్ బిల్లులు ఇవ్వలేని నారాయణస్వామి పదవికి రాజీనామా చేయాలి. అంబేద్కర్ విదేశీ విద్యా విధానాన్ని పక్కాగా అమలు చేస్తాం. ఎస్సీలు ఉన్నత చదువులు చదివేలా చేసి వారు దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేసేలా కృషి



చేస్తాం. భూమిలేని ప్రతి ఎస్సీకి భూ పంపిణీ చేస్తాం. ప్రభుత్వ భూమి లేకపోతే కొనుగోలు చేస్తాం. పేద ఎస్సీల గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం' అని లోకేశ్ తెలిపారు.

# మారనున్న అంగన్‌వాడీల ముఖచిత్రం



కాకినాడ: ఐసీడీఎస్ ప్రాజెక్టులను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ నియోజకవర్గాల ప్రాతిపదికన తీసుకుని వాటి పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాలను చేర్చారు. దీంతో అంగన్‌వాడీ ప్రాజెక్టుల ముఖచిత్రాలు మారనున్నాయి. సీడీపీవోలకు సంబంధించి ఇంకా స్పష్టత రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పార్లమెంట్ స్థానాలను ఆధారంగా చేసుకుని జిల్లాలను ఏర్పాటుచేసింది. దీనిలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టులు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయా జిల్లాల్లో చేర్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 28 ప్రాజెక్టులు, 5,546 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండేవి. పునర్వ్యవస్థీకరణతో ఆ ప్రాజెక్టుల సంఖ్య 23, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య 5,268కి తగ్గింది. నూతన జిల్లాల ఏర్పాటుతో ఏ జిల్లాలకు ఆయా ప్రాజెక్టులను విభజించారు. ఈ మేరకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాకు చేరాయి.

# డ్రోన్లతో.. సస్యరక్షణకు సాంకేతికత



అమలాపురం:వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మరింత సమర్థంగా.. సులభంగా రసాయనాలు పిచికారీ చేయడానికి ప్రత్యేక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఇతర వాణిజ్యపంటలకు మందులు పిచికారీ చేయడానికి అనుకూలంగా ఉండటంతోపాటు సమయం, వ్యయం ఆదా కావడంతో రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతు బృందాలకు రాయితీపై డ్రోన్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇవి కస్టమ్ హైరింగ్ సెంటర్(సీహెచ్‌సీ) బృందాలకు 40శాతం రాయితీపై అందిస్తారు. వీటి ధర సగటున రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉండవచ్చని అధికారులుఅంటున్నారు. జిల్లావ్యాప్తంగా ఒక్కో మండలంలో మూడు రైతు బృందాలకు వీటిని ఇవ్వనున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి మండలానికి మూడు ఆర్బీకేల పరిధిలో మూడు రైతు బృందాలకు 40 శాతం రాయితీతో ఇస్తారు. అయిదుగురు రైతుల బృందంలో ఒకరు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైఉండాలి. డీజీసీఏ నిబంధనల ప్రకారం డ్రోన్ ఆపరేట్ చేసే వ్యక్తికి కచ్చితంగా పాస్‌పోర్టు ఉండాలి. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం అర్హతలు నిర్ణయించింది. డ్రోన్ కొనుగోలుకు అయ్యే వ్యయాన్ని బ్యాంకు ద్వారా రుణం తీసుకోవాలి. రైతు వాటాతో కలిపి మొత్తం సొమ్ము చెల్లించిన తరువాత డ్రోన్ కొనుగోలు చేస్తారు. అనంతరం ప్రభుత్వం అందించే రాయితీ రైతుల బ్యాంకు ఖాతాకు జమవుతుంది. ఆర్బీకేల్లో ఎంపిక చేసిన బృందాల్లో ఒకరికి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన రైతు తర్వాత అదే బృందంలో కొనసాగేలా బృందంలో మిగిలిన రైతులతో ఒప్పందం ఉంటుంది. మండలంలో ప్రతి రైతుకు ఈ డ్రోన్ సేవలందించేలా నిబంధనలు రూపొందించారు. అందరికీ అద్దె ప్రాతిపదికన అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షిస్తారు. డ్రోన్ల ద్వారా పిచికారీ వేగంగా, సులభంగా పూర్తవుతుంది. ఎకరా విస్తీర్ణంలో పురుగు మందు పిచికారి చేయడానికి 8 నిమిషాల సమయం సరిపోతుంది. సాధారణ పిచికారీతో పోలిస్తే 30శాతం వరకు పురుగుమందు ఆదా అవుతుంది. నేలలో తేమ ఎక్కువగా ఉన్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, డ్రోన్లతో పిచికారీకి ఇబ్బందులు ఉండవు. సాధారణ స్ప్రేయర్లతో చల్లే క్రమంలో అన్ని మొక్కలపై సక్రమంగా పడకపోవడం, గాలికి కొంత నేలపైపడి వృథా కావడం జరుగుతాయి. డ్రోన్ల ద్వారా రసాయనాలు పంటలపై చల్లడం వల్ల మొక్కలపై పడటంతో వృథా కాకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పంటలపై కావాల్సిన ఎత్తునుంచి పిచికారీ చేసే వెసులుబాటు ఉంటుంది. ఏ పంటకు ఏ దశలో ఎంత మోతాదులో రసాయనండ్రోన్ల ద్వారా పిచికారీ చేయాలో నేర్పించనున్నారు. ఇప్పటికే పలు మండలాల్లో ప్రైవేటు డ్రోన్లఆపరేటర్లు అద్దె విధానంలో సేవలందిస్తున్నారు. అధిక వర్షాలు పడి మనుషులు చేలల్లోకి వెళ్లలేని స్థితిలోకూడా డ్రోన్ల ద్వారా ఇప్పటివరకు చేలల్లో చీడపీడలకు తీవ్రత ఆధారంగా సాధారణ, ప్రమాదకర రసాయనాలు చేతిపంపులతో చల్లుతూవస్తున్నారు. ఆ క్రమంలో జాగ్రత్తలు తీసుకోకుండా రసాయనాలు పిచికారి చేయడంతో వాసన పడక అస్వస్థతకు గురికావడం, వాంతులు కావడం, కళ్లు తిరిగి పడిపోవడం వంటి ఇబ్బందులకు గురయ్యేవారు. డ్రోన్లు అందుబాటులోకి వస్తే ఆ పరిస్థితి ఉండదు. ఎంపికవ్యవసాయంలో యాంత్రీకరణ ప్రాధాన్యం పెంచాలనే ఉద్దేశంతోనే డ్రోన్లను వినియోంగలోకి తీసుకువస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి మండలానికి మూడు చొప్పున అందిస్తారు. వీటికి రైతు బృందాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఆసక్తి ఉన్నవారు సంబంధిత మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలి. వీరికి 40శాతం రాయితీపై అందిస్తారు. బృందంలో అగ్రికల్చరల్ బీఎస్సీ చదివిన అభ్యర్థి ఉంటే ఆ బృందానికి 50 శాతం రాయితీ వస్తుంది.

## శిశు సంక్షేమంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

తాడిపత్రి:శిశుసంక్షేమ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవని ఐసీడీఎస్ రాష్ట్ర డైరెక్టర్ సిరి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని జూటూరు కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందా లేదా, ప్రీస్కూల్ విద్యను నేర్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సీడీపీవో సాజిదాబేగం, తహసీల్దార్ మునివేలు తదితర సిబ్బంది పాల్గొన్నారు. నాణ్యతలేని పౌష్టికాహారాన్ని అందిస్తే కఠిన చర్యలు తప్పవని సిరి హెచ్చరించారు. పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి ఈ నెల పాలు అందలేదని గుర్తించారు. నాణ్యతలేని పౌష్టికాహారాన్ని తిరిగి వెనక్కి పంపాలని స్థానిక ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. బరువు తక్కువతో పుట్టే పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను బాలింతలకు వివరించారు.

# కుప్పలపై 10,500 టన్నుల ధాన్యం

కాకినాడ: జిల్లాలోని మెట్ట ప్రాంత మండలాల్లో వరి కుప్పలపై 10,500 టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. త్వరగా నూర్పులు చేయకపోతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు సేకరించే అవకాశం ఉండదని వారు చెబుతున్నారు. కోటనందూరు, తుని, తొండంగి, శంఖవరం, రౌతులపూడి, ప్రత్తిపాడు, జగ్గంపేట, గొల్లప్రోలు మండలాల్లోని వరి కుప్పలను రైతు భరోసా కేంద్రాలతో ట్యాపింగ్ చేశారు. ఖరీఫ్ కోతల అనంతరం కుప్పలు వేసి, ఆ పొలాల్లో అపరాలు సాగు చేశారు. ఈ పంట చేతికొస్తేగానీ వరి కుప్పలు నూర్చే అవకాశం లేదు. ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. రోజూ 400 టన్నుల వరకే ధాన్యం సేకరణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను మూసివేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కుప్పలపై ఉన్న ధాన్యం నూర్పులు జరిగే వరకు వీటిని కొనసాగించాలని కాకినాడ జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారులు రాష్ట్రస్థాయి అధికారులకు లేఖ పంపారు. మార్చి ఆఖరు వరకు వీటిని కొనసాగించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అనుమతి రాకపోతే కుప్పలపై ఉన్న ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా కనీస మద్దతు ధరకు సేకరించే వీలుండదు. ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో మిల్లర్లు ధాన్యాన్ని కొనడం లేదు. మార్చి తరువాత కుప్పలపై ఉన్న ధాన్యాన్ని నూర్పు చేసినా, కొనేవారు లేకపోతే రైతులకు ఇబ్బందులు తప్పవు. గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా నూర్పులు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సీజన్ల వారీగా పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని ప్రకారం ధాన్యం పోర్టల్ పనిచేస్తోంది. గతేడాది ఖరీఫ్‌లో పండిన ధాన్యాన్ని సీజన్ తరువాత రబీలో ఉత్పత్తయిన ధాన్యంతో ఆర్బీకేల ద్వారా కొన్నారు. వీటికి ఎఫ్‌టీవోలు జారీ చేశారు. సీజన్ మారిపోయిన నేపథ్యంలో వీటిని తప్పుడు ఎఫ్‌టీవోలుగా పరిగణించారు. అప్పట్లో ఈ విధంగా ధాన్యం అమ్మిన రైతులు కొందరు నష్టపోయారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా మేల్కొనాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఖరీఫ్ కొనుగోలు కేంద్రాలను మరిన్ని రోజులు నిర్వహిస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. లేకపోతే కుప్పలపై ఉన్న 10,500 టన్నుల ధాన్యం కొనుగోళ్లు అగమ్యగోచరంగా మారే ప్రమాదముంది. దీనిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసి, తమకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ధాన్యం సొమ్ముల విడుదలలో మళ్లీ జాప్యం చోటుచేసుకుంటోంది. జనవరి ఆఖరు వరకు ధాన్యం సేకరించిన 21 రోజుల గడువు తరువాత రైతుల ఖాతాలకు సొమ్ములు జమ చేశారు. ప్రస్తుతం సొమ్ముల విడుదల మందగించాయి. గడువు ముగిసినా వీటిని చెల్లించడం లేదు. కాకినాడ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు నవంబరు 10 నుంచి ధాన్యం సేకరణ మొదలుపెట్టారు. మంగళవారం నాటికి 53,088 మంది రైతుల నుంచి 2,56,751 టన్నుల ధాన్యాన్ని 254 ఆర్బీకేల ద్వారా కొన్నారు. వీటికి రూ.523



కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి రూ.471 కోట్లు జమ చేశారు. ఇంకా రూ.52 కోట్లు రైతులకు ఇవ్వాలి. కొన్నిరోజులుగా చెల్లింపులు నిలిచిపోయాయి. ఖరీఫ్ సాగు చేసిన రైతులు పెట్టుబడికి డబ్బుల్లేక, ధాన్యం సొమ్ముల కోసం నిరీక్షిస్తున్నారు. వెంటనే చెల్లింపులు చేయాలని వేడుకుంటున్నారు. జిల్లాలో అన్ని ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఎవరి వద్దనైనా ధాన్యం ఉంటే వెంటనే సంబంధిత ఆర్బీకేలో సంప్రదించాలి. కుప్పలపై ఉన్న ధాన్యాన్నీ కొంటాం. త్వరగా నూర్పులు చేసుకుంటే ఇబ్బంది ఉండదు. కొనుగోలు కేంద్రాలను వచ్చే నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రతిపాదించాం. అనుమతి కోసం ఎదురుచూస్తున్నాం. ఇప్పటికే కొన్న ధాన్యానికి త్వరగా సొమ్ములు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం గడువు దాటిన అన్ని ఖాతాలకు సొమ్ములు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం.

# పాకిస్తాన్‌లో ప్రజల బతుకు కష్టం.. ఇంకా వీడని ఆర్థిక సంక్షోభం..!



ఇస్లామాబాద్ : ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్‌లో నిత్యావసరాల ధరలు అమాంతం పెరగడంతో.. అక్కడి ప్రజలు బతకడం కష్టమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడతున్నారు. ఆర్థికంగా దెబ్బతింటే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందో యావత్ ప్రపంచానికి శ్రీలంక ఓ ఉదాహరణగా నిలిచింది. ఇటీవల కాలంలో రుణాలు తీసుకుంటూ శ్రీలంక కొంతమేర ఆర్థికంగా పుంజుకుంటున్నా.. ఇస్లాం దేశమైన పాకిస్తాన్ మాత్రం ఆ దేశం నుంచి ఇంకా గుణపాఠాలు నేర్చుకోకపోవడం శోచనీయం. పాకిస్తాన్ ఆర్థిక మాంద్యం నుంచి పుంజుకోవడానికి రుణాలను తీసుకున్నా.. వాటిని తిరిగి చెల్లించలేక అవస్థలు పడుతోంది. దాదాపు ప్రపంచంలోనే రుణ ఎగవేతకు దగ్గరలో ఉన్న అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో పాకిస్తాన్ ఐదో దేశంగా నిలవనుందని కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం పాకిస్తాన్‌లో ద్రవ్యోల్బణం 48 ఏళ్ల గరిష్టానికి చేరింది. దీంతో అక్కడి ప్రజల జీవనం కష్టతరమౌతుంది. ఇక గతేడాది వరదల ప్రభావం అక్కడి ప్రజల పైనా, ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికీ కొనసాగుతోంది. ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు ఈ వారంలో పాక్ ప్రభుత్వం ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ నుండి 6.5 బిలియన్ డాలర్ల రుణం కోసం ప్రయత్నించినప్పటికీ ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాదిలో జరగబోయే నేషనల్ అసెంబ్లీ ఎన్నికలు గందరగోళంగా మారే అవకాశముందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. గతంలో ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ కానీ, ఇప్పుడున్న షెహబాజ్ షరీఫ్‌లు కానీ పాక్ అభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేయకపోవడం ప్రజలు నిశితంగా గమనిస్తూనే ఉన్నారని ప్రముఖ మీడియా ఛానెల్ బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. ఆర్థికంగానూ, రాజకీయంగానే కాదు.. అక్కడ ఉగ్రవాదం కూడా పెచ్చరిల్లడం ఆ దేశాభివృద్ధికి పెను సమస్యగా దాపురించింది. ఇటీవల పెషావర్ నగరంలోని మసీదులో జరిగిన ఆత్మాహుతి దాడివల్ల దాదాపు 100 మందికిపైగా మృతి చెందారు. ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో అక్కడి ప్రజల పరిస్థితులు ఎలా ఉన్నాయని తెలుసుకోవడానికి బ్లూమబర్గ్ అనే న్యూస్ ఛానెల్ పాకిస్తానీయులను పలకరించింది. ఈ ఛానెల్‌తో మొహమ్మద్ రషీద్ అనే ఓ రెస్టారెంట్ యజమాని మాట్లాడుతూ... 'పెరుగుతున్న ధరల ద్రవ్యోల్బణం వల్ల స్థానిక వ్యాపారాలు బాగా దెబ్బతిన్నాయి. ఈ శీతాకాలంలో తన రెస్టారెంట్‌లో సీ ఫుడ్స్ 50 శాతం మేర విక్రయాలు తగ్గాయి. ధరలు పెరగడం వల్ల మధ్యతరగతి కష్టమర్లు సీ ఫుడ్‌కి దూరంగా ఉంటున్నారు.' అని అన్నారు. ఇక గ్యాస్ స్టేషన్ మేనేజర్ ఇర్ఫాన్ అలీ బ్లూమ్‌బర్గ్ ఛానెల్‌తో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం గత నెలలో పెట్రోల్ ధర పెంచింది. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర 262గా ఉంది. దీంతో ప్రయాణీకులు.. తమ ప్రయాణలను తగ్గించుకుంటున్నారు. లీటర్ పెట్రోల్ ధర రూ. 200 ఉన్నప్పుడు 15 వేల లీటర్ల పెట్రోల్‌ని అమ్మాం. ఇప్పుడు రూ. 250కి పైగా ఉండ డంతో రోజుకు 13 వేల లీటర్లే అమ్ముతున్నాము. ఒక్కోరోజు అంతకంటే తక్కువగా అమ్ముతున్నాము. ప్రస్తుతం పార్కో పాకిస్తాన్ లిమిటెడ్ పెట్రోల్ బంక్‌లు ఖాళీగా ఉంటున్నాయి' అని ఇర్ఫాన్ అలీ చెప్పుకొచ్చారు. చాలామంది పాకిస్తానీయులు రోజువారీ అవసరాల కోసం అప్పులు చేస్తున్నారు. ఫర్జానా అనే మహిళ తన ఇంటి అవసరాల కోసం ఐదు వేల రూపాయల్ని అప్పు చేయగా.. దాన్ని తీర్చలేక 16 ఏళ్ల తన కుమారుడిని చదువు మాన్పించి రెస్టారెంట్‌లో పనికి పంపిస్తున్నట్లు మీడియాతో చెప్పారు. తన దగ్గరున్న నగలన్నీ కూడా అమ్ముకున్నానని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఇక మహమ్మద్ రషీద్ అనే ఓ రైతు మీడియాతో మాట్లాడుతూ.. 'గత రెండేళ్లలో కూలీల రేట్లు బాగా పెరిగిపోయాయి. వ్యవసాయ ఖర్చులు భారీగా పెరిగాయి. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు' అని అన్నారు.

# చెత్త పన్ను వసూలుకు ఎత్తుగడ!

## ఆస్తి పన్నుకు అనుసంధానానికి కసరత్తు



సత్తెనపల్లి,: ఆస్తిపన్ను డిమాండు నోటీసులోనే చెత్త పన్ను రుసుం విధించేలా పురపాలకశాఖ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఉన్నతస్థాయి నుంచి అందిన మార్గదర్శకాలకు అనుగుణంగా వార్డు సచివాలయాల పరిధిలో నివాస గృహాలకు ఆస్తిపన్ను అసెస్‌మెంట్లకు అనుసంధానంచేసే ప్రక్రియ గత వారం రోజులుగా వేగవంతమైంది. ఈ అసెస్‌మెంట్లలో చెత్తపన్ను రుసుం విధించడం ద్వారా ఇకనుంచి ప్రజలు, వ్యాపారులు తప్పనిసరిగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడబోతోంది. నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణాల్లో దీన్ని త్వరలోనే అమలు చేయనున్నారు. మిగిలిన పట్టణాలు, నగర పంచాయతీలకు ఆటోలు సరఫరా చేసిన తర్వాత క్రమంగా వర్తింపజేయనున్నారు. 2021 అక్టోబరు 1 నుంచి క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) అమల్లో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 42 పట్టణాలకు ఆటోలు అందజేసి చెత్త సేకరణకు సంబంధించి వినియోగ రుసుం (యూజర్ ఛార్జిలు) వసూలు చేస్తున్నారు. జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణాలకు ఆటోలు సరఫరా అయ్యాయి. ఒక్కో ఆటోకు రూ.52 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంది. పూర్తిస్థాయిలో పన్నులు వసూలు కాకపోవడంతో ఆటోలు, కార్మికుల సేవల్లో ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఈక్రమంలో ఆ రెండు పట్టణాలతోపాటు మిగిలిన వాటికి కూడా ఆస్తిపన్ను డిమాండు నోటీసులోనే చెత్త సేకరణ పన్నును పొందుపర్చి నూరుశాతం వసూలుచేసే దిశగా ప్రణాళికలు రూపకల్పన చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఇంటి నుంచి నెలవారీగా వినియోగ రుసుము వసూలు చేస్తున్నారు. ఈ విధానంలో మార్పులుతెచ్చి క్లాప్ పీటీ మ్యాపింగ్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రాంతాల్నిబట్టి ప్రతి ఇంటికి రూ.30 నుంచి రూ.90 వరకు, వ్యాపార, వాణిజ్య దుకాణాలకు రూ.2 వేలు నుంచి రూ.5 వేలు వరకు పన్ను విధించనున్నారు. నరసరావుపేట పట్టణంలో 24 చెత్త సేకరణ ఆటోలు ఉంటే వాటికి నెలకు రూ.15.11 లక్షలు చెల్లించాల్సి ఉంది. చెత్త సేకరణ రుసుము డిమాండు రూ.17.18 లక్షలుగా ఉంది. గతేడాది మార్చి నుంచి వసూళ్లను చూస్తే ఏ నెలలోనూ వసూళ్లు 60 శాతానికి మించలేదు. జనవరిలో రూ.81,990 మాత్రమే వసూలైంది. చిలకలూరిపేట పట్టణానికి 27 ఆటోలు సమకూర్చగా వాటికి నెలకు రూ.17 లక్షలు చెల్లించాల్సి ఉంది. అదే చెత్త సేకరణకు సంబంధించి యూజర్ ఛార్జిల డిమాండు నెలకు రూ.19.82 లక్షలుగా నిర్ధేశించారు. ఈ పట్టణంలో జనవరిలో రూ.34,410 మాత్రమే వసూలైంది. చెత్త సేకరణకు పన్ను చెల్లించేదేంటనే భావనలో ప్రజలు, వ్యాపారులు ఉండగా.. పురపాలకశాఖ కొత్త ఎత్తుగడ వేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 1,32,259 ఆస్తిపన్ను అసెస్‌మెంట్లతో గృహాలు, వాణిజ్య సముదాయాల వివరాల్ని క్లాప్ పీటీ యాప్‌లో అనుసంధానం చేస్తున్నారు. ఈ విధానం ద్వారా ఆస్తిపన్ను అసెస్‌మెంట్లకు తగ్గట్లుగా చెత్త సేకరణ వినియోగ రుసుం చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనేది ప్రభుత్వానికి సులభంగా తెలియబోతుంది. క్లాప్ యాప్‌లో పీటీ మ్యాపింగ్ ప్రక్రియ ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా చేపడుతున్నట్లు కమిషనర్లు తెలిపారు.

# అరకొర సిబ్బందితో సేవలెలా?

### మిర్చి సీజన్‌లో తప్పని ఇబ్బందులు

గుంటూరు: మిర్చియార్డులో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. సగానికి పైగానే పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిర్చియార్డుకు మంజూరైన రెగ్యులర్ ఉద్యోగులు 78 మంది కాగా.. ప్రస్తుతం 32 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. వివిధ విభాగాల్లో మొత్తం 46 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో 102 మంది ఉద్యోగులు ఉండేవారని సిబ్బంది చెబుతున్నారు. ఇప్పుడా పరిస్థితి లేదు. పదేళ్ల కిందటితో పోలిస్తే బడ్జెట్లో మంజూరైన ఉద్యోగులు సంఖ్య 24 మందికి తగ్గింది. అయినప్పటికీ అన్ని పోస్టులు భర్తీ చేయలేని పరిస్థితి. ప్రత్తిపాడులో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేశాక ఇక్కడ ఉద్యోగుల్లో కొందర్ని అక్కడకు పంపారు. మిర్చియార్డులో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయలేదు. మార్కెటింగ్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందంటున్నారు. మొత్తం 2,200 మంది సేవలందించాల్సి ఉండగా.. సగం కూడా ఉండరని, మొత్తం 1000 మంది లోపే ఉద్యోగులు ఉంటారని పేర్కొంటున్నారు. గత కొన్నేళ్లుగా మార్కెటింగ్ శాఖలో ఉద్యోగ నియామకాలు జరపకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని సిబ్బంది వాపోతున్నారు. గుంటూరు మిర్చియార్డుకు ఒక్క గుంటూరు జిల్లా నుంచే కాకుండా పొరుగున ఉన్న పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుంచి కూడా రైతులు మిర్చిని క్రయవిక్రయాలుకు తరలిస్తుంటారు. ఏడాదిలో మిర్చి సీజన్ అయిదారు నెలలు ఉంటుంది. డిసెంబర్ నుంచే కర్నూలు ప్రాంత రైతులు సరకును తీసుకువస్తుంటారు. జనవరి నుంచి మేలో వేసవి సెలవుల ఇచ్చే వరకు సగటున లక్షకు పైగానే మిర్చి బస్తాలు యార్డుకు వస్తుంటాయి. మార్చి, ఏప్రిల్ నెలల్లో లక్షన్నరకు పైగా బస్తాలను విక్రయాల నిమిత్తం రైతులు తీసుకువస్తారు.



అన్ని విభాగాల్లో సరిపడా సిబ్బంది ఉంటే క్రయవిక్రయాలు త్వరితగతిన జరగడంతో పాటు మిర్చియార్డులో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావు. అవకతవకలు, అక్రమాలు జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం పాటు రైతులకు విస్తృతంగా సేవలందించేందుకు వీలుంటుంది. క్షేత్ర స్థాయిలో ఉండాల్సిన కింది తరగతి పోస్టులన్నీ చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. సూపర్‌వైజర్ దిగువ యూడీసీ, ఎల్డీసీ, బిడ్ క్లర్క్, సహాయ సూపర్‌వైజర్లు, గ్రేడర్లు, టైపిస్టులు, జూనియర్ మార్కెటింగ్ సూపర్‌వైజర్లు, వాచ్‌మన్స్, అటెండర్స్ పోస్టులు భర్తీ కాలేదు. ఈ విభాగాల్లో ఒకరో, ఇద్దరో ఉన్నారు. కొన్ని పోస్టుల్లో అయితే వారు కూడా లేరు. పోస్టులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులు లేకపోవడంతో గత్యంతరం లేక పొరుగు సేవల ఉద్యోగులపై ఆధారపడుతున్నారు. పొరుగు సేవల విభాగంలో 13 మంది, సెక్యూరిటీ విభాగంలో 40 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులంత బాధ్యత వీరికి అంతగా ఉండదని... ఈ పొరుగు సేవల ఉద్యోగులనే రెగ్యులరైజ్ చేస్తారా అంటే అదీ లేదని సిబ్బంది వాపోతున్నారు. పొరుగు సేవల సిబ్బందికి సకాలంలో జీతాలు అందకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు చేతివాటం కారణంగా అవకతవకలు అరికట్టడం అధికారులకు సాధ్యం కావడంలేదు.

# కొరత తీరక..కలత వీడక



కాకినాడ :వరి చేను పిలకల దశ దాటింది. మరికొన్నిచోట్ల చిరుపొట్ట దశలో ఉంది. దశల వారీగా ఎరువు వేయడంలో అప్రమత్తంగా లేకపోతే దిగుబడి తగ్గి.. చీడపీడలు ఆవహిస్తాయి. ఎరువుల అవసరం దండిగా ఉన్నా ఉమ్మడి జిల్లాలో అందుబాటులో లేక అన్నదాతలు తల్లడిల్లుతున్నారు. ప్రధానంగా కాంప్లెక్స్ ఎరువులు దొరక్క... ఏదో రకం ఎరువుతో సరిపెడుతున్నారు. కోనసీమలో గత ఖరీఫ్‌లో కొన్ని మండలాల్లో పంట విరామం పాటించారు. వీరంతా రబీకి ముందస్తుగా వచ్చి.. డిసెంబరులోనే నాట్లు పూర్తి చేశారు. ఇప్పుడు పంట చిరుపొట్ట దశకు చేరడంతో కాంప్లెక్స్ ఎరువులు వాడాలి. అధికారులేమో అదిగో.. ఇదిగో అని దాటవేస్తున్నారు. చేసేదేమీ లేక అందుబాటులో ఉన్నవే వేస్తున్నారు. కాకినాడ జిల్లాలో లభ్యత ఫర్లేదు అనుకున్నా.. అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను దోచేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో తొలి దశలో నాట్లు వేయగా ఇక్కడి రైతులూ ఎరువుల కోసం తిరుగుతున్న దయనీయమిది. రబీలో యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు అవసరం. చేనుకు పచ్చదనం, త్వరగా ఎదగాలని యూరియా అధికంగా వాడటంతో గిరాకీ పెరిగింది. యూరియా 45 కిలోల బస్తా రూ.266.67కు విక్రయించాలి. ప్రైవేటు డీలర్లు ఒక్కో బస్తాకు రూ.300 తీసుకుని.. రసీదులూ ఇవ్వడంలేదు. ఉమ్మడి జిల్లాలో 1,015 మంది ప్రైవేటు డీలర్లు ఉండగా వీరి వద్దనే ప్రస్తుతం నిల్వలు ఉన్నాయి. వీరు అధిక ధరలకు అమ్ముతున్నా పర్యవేక్షణ కొరవడింది. వ్యవసాయ, ఉద్యాన సహాయకుల పర్యవేక్షణలో నిర్దేశిత ధరలకే ఎరువులు అమ్మాల్సి ఉన్నా.. ఆ ఊసే లేదు. ఇక డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచేస్తున్నారు. కొన్నిచోట్ల ప్రస్తుత వరి చేను దశకు కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడాలి. వీటి ధరలపై నిఘా పెట్టాలి. ప్రైవేటు దుకాణాల్లో ధరల పట్టికలు లేవు. తూర్పుగోదావరి జిల్లాలో రబీలో 1,28,157 ఎకరాల్లో వరి వేశారు. అన్ని రకాలు కలిపి 47 వేల టన్నుల ఎరువులు అవసరం. ఇప్పటికి 34 వేల టన్నులు సరఫరా చేశారు. ఆర్బీకేల్లో కేవలం ఆరు వేల టన్నులే పంపిణీ చేశారు. అనపర్తి, బిక్కవోలు, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురంలో బొండాలు రకం ఎక్కువగా సాగు చేశారు. కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల్లోనూ ఇంతే. ఇక్కడ రబీ సాగు ముందుగా జరిగింది. ఇక్కడ ఎరువుల వాడకం ఎక్కువ. తూర్పున మొక్కజొన్న, చెరకు, అరటి పంటలు సాగులో ఉండగా వీటికి ఎరువులను వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో అవసరాల మేరకు ఎరువులు ఉంచాలి. కొన్ని ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్నా నిఘా కొరవడింది. పంట చిరుపొట్ట దశకు చేరిన నేపథ్యంలో ఎరువుల వినియోగం అధికంగా ఉంది. అన్ని గ్రామాల్లో వీటిని సరఫరా చేయాలి.

# పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు



బాపట్ల,: శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 13 మండలాల పరిధిలో పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు మార్చి 13న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి అధికారులు పని చేయాలని, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 13 మండలాల పరిధిలో 17,626 మంది పట్టభద్ర పురుష ఓటర్లు, 8,745 మంది మహిళా ఓటర్లు, ఇతరుల కేటగిరీలో ఒకరు కలిపి మొత్తం 26,372 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పట్టభద్రులకు 24 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఓటర్లకు 13 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఓటర్ల నుంచి ఫిర్యాదుల స్వీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్, పోలింగ్ సరళి పరిశీలించటానికి వీడియోగ్రఫీ, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలు, పోలింగ్ కేంద్రం నిర్వహణపై అధికారులకు, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జేసీ శ్రీనివాసులు, ఏఎస్పీ మహేష్, డీఆర్వో లక్ష్మీశివజ్యోతి, ఆర్డీవోలు రవీందర్, సరోజని పాల్గొన్నారు.

# అనుమతులు గోరంత.. తవ్వకాలు చెరువంత

నిడదవోలు:నిడదవోలు మండలం కంసాలిపాలెంలో సుమారు 42 ఎకరాల్లో చౌళం చెరువు ఉంది. దీని ద్వారా చుట్టుపక్కల రైతులకు సుమారు 300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేది. కొంతమంది అక్రమార్కుల కన్ను దీనిమీద పడటంతో చాలావరకు ఆక్రమణలకు గురై కేవలం 8 నుంచి 10 ఎకరాల వరకు మాత్రమే చెరువు రూపంలో మిగిలి ఉంది. కొన్నేళ్ల క్రితం నీరు–చెట్టు పథకంలో భాగంగా ఆక్రమణలను తొలగించి చెరువును పునరుద్ధరించారు. అంతవరకు బాగానే ఉంది. ఆ తర్వాత పాలకులు పట్టించుకోకపోవడంతో ఆక్రమణదారులు మళ్లీ రెచ్చిపోయారు. దీనికి తోడు పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు బాగా ఉండటంతో బోరు నీరు సమృద్ధిగా వస్తోంది. ఈ క్రమంలో జగనన్న కాలనీల్లో లేఔట్ల చదనుకు అనుమతుల పేరుతో ఈ చెరువు మట్టిని తరలిస్తున్నారు. ఇక్కడి నుంచే అసలు సమస్య మొదలైంది. ప్రస్తుతం నిడదవోలు పట్టణంలోని జగనన్న కాలనీలో పూడిక చేసే పనులు జరుగుతున్నాయి. దీనికి కంసాలిపాలెం చౌళం చెరువు నుంచే మట్టిని తరలిస్తున్నారు. దీనికి అనుమతులు ఉన్నా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ మాత్రం లేదు. ఎంతవరకు అనుమతులు ఇచ్చారు, ఎంతమేర తవ్వుతున్నారో పట్టించుకునే వారే లేరు. అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు.అంతవరకు బాగానే ఉంది. ఆ తర్వాత పాలకులు పట్టించుకోకపోవడంతో ఆక్రమణదారులు మళ్లీ రెచ్చిపోయారు. దీనికి తోడు పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు బాగా ఉండటంతో బోరు నీరు సమృద్ధిగా వస్తోంది. ఈ క్రమంలో జగనన్న కాలనీల్లో లేఔట్ల చదనుకు అనుమతుల పేరుతో ఈ చెరువు మట్టిని తరలిస్తున్నారు. ఇక్కడి నుంచే అసలు సమస్య మొదలైంది. ప్రస్తుతం నిడదవోలు లాగ్‌బుక్ నిర్వహణ అనేది అక్కడ కనిపించట్లేదు.



ఇటీవల పరిశీలించగా ఓ ప్రైవేటు వ్యక్తి ఎన్ని లారీలు వెళ్తున్నాయో నమోదు చేస్తున్నారు. అతను కూడా లేఔట్‌లో మట్టి నింపే గుత్తేదారుడికి చెందిన వ్యక్తే కావడం గమనార్హం. లారీకి అయిదు యూనిట్ల చొప్పున రోజుకు 70 నుంచి 80 లారీల్లో 375 యూనిట్ల మట్టి తరలిస్తున్నారు. ఇది కాకుండా లెక్కాపత్రం లేకుండా తరలిస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లోడింగ్, అన్–లోడింగ్ ప్రాంతాల్లో పురపాలక అధికారులు ఉండాలి. కానీ ఎవరూ ఉండట్లేదు.

అనుమతి ఉందంటూ ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. మట్టి తరలింపులో నిబంధనలు పాటించట్లేదు. జగనన్న లేఔట్ పూడిక నిమిత్తం అనుమతులు ఉన్నాయి. లోడింగ్ జరిగే ప్రాంతం, దిగుమతి జరిగే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించడంతో పాటు, లాగ్‌బుక్ నిర్వహించాలని పురపాలక అధికారులకు సూచించాం. అలా లేనిపక్షంలో తక్షణమే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

# ఫలించిన సుదీర్ఘ నిరీక్షణ-

# 1998 డీఎస్సీ అభ్యర్థులకు పోస్టులు

పామర్రు :పాతికేళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కబోతోందని 1998 డీఎస్సీ అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారిని సెకండరీ గ్రేడు టీచరు పోస్టుల్లో ఒప్పంద ప్రాతిపదికన నియమించడానికి ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అభ్యర్థులకు కటాఫ్ మార్కులు నిర్ణయించి రిజర్వేషన్లు కేటాయించింది. అందులో ఓసీలకు 50, బీసీలకు 45, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 40 మార్కులుగా నిర్ణయించారు. ఆ మేరకు అర్హత సాధించిన వారిని ముఖాముఖికి పిలిచారు. దీనికి సంబంధించి అప్పట్లో 221 జీవో జారీ చేశారు. కొన్ని విభాగాల్లో కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులు లేకపోవడంతో మరో జీవో 618ను విడుదల చేసి కటాఫ్ మార్కులను 45–40–35గా నిర్ధారించారు. అదే సమయంలో ఏపీలో ఉప ఎన్నికలు రావడంతో ప్రక్రియ చాలా జిల్లాల్లో జరగలేదు. ఎన్నికలు పూర్తయిన తరువాత జిల్లాలో 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు పిలిచారు. రెండు జీవోల ప్రకారం కూడా అభ్యర్థులు హాజరయ్యారు.



# సూక్ష్మ రుణ ప్రణాళికతో బలోపేతం



కొవ్వూరు:సూక్ష్మ రుణ ప్రణాళికతో మహిళా సంఘాలు ఆర్థి కంగా బలోపేతం అవ్వాలని మెప్మా పీడీ బి.ప్రియంవద అన్నారు. కొవ్వూరు పురపాలక కార్యాలయంలో సీఎంఎం ఎ.జ్యోతి అధ్యక్షతన రిసోర్స్ పర్సన్లతో సమావేశం నిర్వహించారు.

మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు, లాభాలు, పొదుపు, సమావేశాల తీరు, తీర్మానాలు, కొత్త గ్రూపుల ఏర్పాటుపై సమీక్షించారు. ప్రియంవద మాట్లాడుతూ జిల్లాలో 2022–23లో 153సంఘాలు రూ.19.37 కోట్లు రుణాలు పొందాయన్నారు. ఆర్పీలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని, ప్రతి విషయాన్ని సంఘ సభ్యులకు చెప్పాలన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**